
@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శనివారం 31 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

మీ వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం

- యూసీసీ అమలు చేస్తాం
- 30 ఏళ్ల వరకు ఎస్పీకి అధికారం లేదు
- రామభక్తులపై కాల్పులను గుర్తుచేసిన షా
- ఓటు చోరీపై చర్చకు సిద్ధం
- యూసీసీపై దేశవ్యాప్త చర్చ



కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై కీలక నిర్ణయం

- మధ్యవర్తిగా జస్టిస్ దేశాయ్ నియామకం
- ఇరుపక్షాల అంగీకారంతో నిర్ణయం
- పరిష్కారానికి నిపుణుల సహకారం
- మధ్యవర్తిత్వానికి పూర్తి సహకారం
- నాలుగు వారాల తర్వాత సమీక్ష
- విచారణ నిలిపివేతకు గతంలో నిరాకరణ



1న పుర పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా

- 36,351 మందితో బందోబస్తు
- 12,244 కేంద్రాల్లో 1న ఉదయం 7 గంటల నుంచి పోలింగ్
- 1.03 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు

అమరావతి

నవంబర్ 1న జరగనున్న వంద పట్టణ స్థానిక సంస్థల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా 36,351 మంది పోలీసు సిబ్బందిని మోహరిస్తోంది. పోలీసు సిబ్బందితో పాటు డ్రోన్లు, సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతర నిఘాకు చర్యలు తీసుకుంటున్నారు. వివిధ జిల్లాల్లో 671 పోలింగ్ కేంద్రాలను అత్యంత సున్నితమైనవిగా గుర్తించి వాటి వద్ద 3,355 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. మరో 1,233 సున్నిత కేంద్రాల కోసం మరో 4,943 మందిని సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని - మిగతా3లో

తుపాను బాధితుల కష్టం తెలుసు..

ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం

- సీఎం చంద్రబాబు భరోసా
- పశ్చిమగోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- తుపాను బాధితులను ఆదుకుంటామని, పంటల బీమాతో ధీమా కల్పిస్తామని హామీ
- 15 వేల విద్యుత్ స్తంభాలు కూలాయని, సరఫరా పునరుద్ధరణకు చర్యలు
- తుపాను నష్టం ప్రాథమికంగా రూ.4,600 కోట్లుగా అంచనా
- బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ
- అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధుల విడదల



అమరావతి

'అర్నబ్' తుపాను సృష్టించిన బీభత్సం వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. నీట మునిగిన పంటలతో కన్నీరు పెడుతున్న రైతులు, తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న కొబ్బరి రైతులు, జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను - మిగతా3లో



ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- బద్రీనాథ్ నుంచి బయల్దేరిన కాసేపటికే గాల్లో సంబంధాలు కోల్పోయిన విమానం
- మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు
- ప్రమాదం నేపథ్యంలో ట్రాన్స్ భారత్ ఏవియేషన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత
- వరుస ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ సీఎం హరీశ్ రావత్



మత్స్యకారుల సమస్యలపై చర్చ

- పడవలకు బీమా కల్పించే యోచన
- నష్టంపై పవన్ కల్యాణ్ సమీక్ష
- ఉప్పాడ రక్షణ గోడ పనులు వేగవంతం
- కాకినాడలో విద్యుత్ అంతరాయం
- ఉప్పాడలో భారీగా తీర కోత
- బీచ్ రోడ్డు ధ్వంసం.. రాకపోకలు బంద్
- 54,435 హెక్టార్లలో పంట నష్టం
- 21 మండలాల్లో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



అమరావతి

అర్నబ్ తుపాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జరిగిన నష్టం, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. అమరావతి నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్ పాల్గొన్నారు. జిల్లాలో తుపాను వల్ల జరిగిన నష్టం, చేపట్టిన సహాయక చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. "తీరప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి. వేట పడవలకు బీమా కల్పించే అంశంపై ప్రతిపాదనలు - మిగతా3లో



49.6 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

- 2.6 శాతానికి తీవ్ర పేదరికం.. ఉపాధితో తగ్గిన పేదరికం
- సంక్షేమ పథకాలతో ఊరట.. 2028 నాటికి మరింత తగ్గుదల
- గ్రామీణ ప్రాంతాల్లో పురోగతి.. వీడని ఆదాయ అసమానతలు

నవంబర్ 20 వరకు గడువు పొడిగింపు

- 30న తుది ఓటర్ల జాబితా
- ఈసీ తాజా ఉత్తర్వులు జారీ
- వివేక్ యాదవ్ వెల్లడి
- ఆరు రాష్ట్రాల్లో సవరించిన షెడ్యూల్
- అధికారుల అభ్యర్థనతో గడువు పెంపు
- దిల్లీకి డిసెంబర్ 22 వరకు గడువు
- దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ తుది దశ

అమరావతి

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరోసారి పొడిగించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మరో ఐదు రాష్ట్రాల్లో సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. నవంబరు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. నవంబరు 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈ మేరకు సవరించిన షెడ్యూల్?పై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో సర్ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. సర్ - మిగతా3లో

జనవరి 25 నుంచి జనగణన

- ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మినహాయింపు
- మార్చి 1 అర్ధరాత్రి కీలక గడువు
- జనవరి 10 నుంచే స్వీయ నమోదు
- రెండు దశల్లో జనాభా లెక్కింపు
- జనగణనకు రూ.11,718 కోట్ల కేటాయింపు
- కరోనా కారణంగా ఐదేళ్లు ఆలస్యం
- చివరిసారిగా 2011లో జనాభా లెక్కింపు





ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

- చివరి శ్వాస వరకు ప్రజాసేవ.. దేశం కష్టాల్లో ఉంటే సంబరాలా?
- ఎరువులు, గ్యాస్‌పై దుష్ప్రచారం.. రైతులపై ధరల భారం పడనివ్వం
- రైతు సంక్షేమమే లక్ష్యం.. పీఎం-కిసాన్‌కు రూ.4.5 లక్షల కోట్లు
- బనాస్కాంత రైతులపై ప్రశంసలు.. పశుసంవర్ధక రంగానికి ప్రోత్సాహం

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

ఉత్తరాఖండ్‌లో శుక్రవారం ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ దుర్ఘటన విషాదాంతంగా ముగిసింది. బద్రీనాథ్ నుంచి సహస్త్రధార వెళుతున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్‌తో సహా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వార్త అందిన వెంటనే ఉత్తరాఖండ్ పోలీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆర్మీ బృందాలు సంయుక్తంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుల్లో హెలికాప్టర్ పైలట్ కెప్టెన్ హిమాన్షు సభర్వాల్ (ఢిల్లీ) కాగా, ప్రయాణికులను ప్రతాప, అరుణ్, శంకర్ గౌడ, సుధీర్ కె, హెచ్.ఎస్. నటరాజాగా గుర్తించారు. వీరంతా కర్ణాటకకు చెందినవారని పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలం నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు ధ్రువీకరించారు. మృతదేహాలను రోడ్డు మార్గం ఉన్న ప్రాంతానికి తరలించే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.



రెండు నిమిషాల్లోనే తెగిన సంబంధాలు

చమోలీ ఎస్పీ సుర్జీత్ సింగ్ పన్వార్ వెల్లడించిన వివరాల ప్రకారం, "ట్రాన్స్ భారత్ ఏవియేషన్" సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ మధ్యాహ్నం 1.12 గంటలకు బద్రీనాథ్ సివిల్ హెలిప్యాడ్ నుంచి బయలుదేరింది. కేవలం రెండు నిమిషాల వ్యవధిలోనే, మధ్యాహ్నం 1.14 గంటల సమయంలో జోషిమఠ్ సమీపంలో హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్ గాల్లో ఉండగానే అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లడం చూశామని సమీప ప్రాంతాల్లోని స్థానికులు తెలిపారని ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖజఞూ) కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ తెగిపోవడంతో పాటు, ట్రాకింగ్ సిస్టమ్ నుంచి కూడా అది అదృశ్యమైనట్లు తెలిపింది.

సంస్థ సేవలు నిలిపివేత

ఈ దుర్ఘటన నేపథ్యంలో, ముందుజాగ్రత్త చర్యగా ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన అన్ని హెలికాప్టర్ల సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యూసీడీఏ ప్రకటించింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలపై ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత హరీశ్ రావత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇది చాలా బాధాకరమైన విషయం. రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలను సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది. వరుసగా ఇలాంటి సంఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తగిన మార్పులు చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

49.6 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

యూపీ నుంచి బెంగాల్ వరకు పేదరికంభారతదేశంలో తీవ్ర పేదరికం 12 ఏళ్ల కాలంలో అత్యంత వేగంగా క్షీణించిందని వరల్డ్ బ్యాంక్ తన తాజా నివేదికలో వెల్లడించింది. 2011 సంవత్సరంలో ఏకంగా దేశ జనాభాలో 27.1 శాతంగా ఉన్న తీవ్ర పేదరికం రేటు, 2023 నాటికి 2.6 శాతానికి పడిపోయిందని స్పష్టం చేసింది. ఈ కాలంలో భారతదేశం సుమారు 496 మిలియన్ల మంది ప్రజలను (49.6 కోట్లు) విజయవంతంగా పేదరికం నుంచి బయటపడేసిందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. 'ఇండియా పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్: అక్టోబర్ 2026' పేరిట విడుదలైన ఈ రిపోర్ట్ ప్రకారం- ఈ పేదరికం అంచనాలను 2021 కొనుగోలు-శక్తి- సమతుల్యత (ర్రాా- పర్చేజింగ్, పవర్, పారిటీ) ఆధారంగా లెక్కించారు. వరల్డ్ బ్యాంక్ ఈ నివేదికలో పేదరికాన్ని అంచనా వేయడానికి రోజుకు 4.20 డాలర్ల ఆదాయాన్ని దిగువ మధ్య ఆదాయ దేశాల పేదరిక పరిమితిగా, రోజుకు 3 అమెరికన్ డాలర్లను తీవ్ర పేదరిక ప్రమాణంగా తీసుకొని ఈ గణాంకాలను వెల్లడించింది.

2011-2023 మధ్య కాలంలో రోజుకు 4.20 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న జనాభా వాటా 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గింది. ఈ మార్పుతో సుమారు 49.6 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ప్రపంచ బ్యాంక్ నివేదిక పేర్కొంది. అదే సమయంలో రోజుకు 3 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవించే తీవ్ర పేదరికం రేటు- 27.1 శాతం నుంచి 2.6 శాతానికి పడిపోయింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పేదరికాన్ని తగ్గించిన దేశాల్లో భారత్ కూడా ఒకటని వరల్డ్ బ్యాంక్ అభిప్రాయపడింది. గత దశాబ్ద కాలంలో భారత్- పేదరికాన్ని తగ్గించడంలో అద్భుతమైన పురోగతిని సాధించిందని పేర్కొంది. పేదరికం తగ్గినా ఆదాయ అసమానతలు మాత్రం కొనసాగుతున్నట్లు ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఇక్కడ ఎక్కువగా సంపాదించే వారు, తక్కువగా సంపాదించే వారి ఆదాయం మధ్య భారీ వ్యత్యాసం ఉందని స్పష్టం చేసింది.



పేదరికం తగ్గడానికి కారణాలివే!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్‌పై ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశంలో పేదరికం తగ్గడానికి కారణాల్ని కూడా వరల్డ్ బ్యాంక్ ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు. వినియోగ వ్యయం పెరగడం, మెరుగైన ఉపాధి అవకాశాలు ముఖ్యంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు పెరగడం, ఆహార సబ్సిడీలతో పాటు ఇతర సామాజిక సంక్షేమ పథకాలు విస్తరించడం వంటివి పేదరికం తగ్గడానికి దోహదపడ్డాయని ప్రపంచ బ్యాంక్ గుర్తించినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన విధానపరమైన నిర్ణయాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కారణంగానే ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని, తీర్పును గెల్చుకుంటోందని ఆమె అన్నారు. ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం, కుటుంబ ఆదాయాల్ని బలోపేతం చేయడం, ప్రజా సేవల పంపిణీ ద్వారా పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పుకొచ్చారు. రాబోయే సంవత్సరాల్లోనూ భారతదేశంలో పేదరికం తగ్గే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. రోజుకు 4.20 డాలర్ల ఆదాయ పరిమితి ప్రకారం 2026లో పేదరికం రేటు 14.2 శాతం నుంచి, 2028 నాటికి 12.1 శాతానికి తగ్గొచ్చని పేర్కొంది. అయితే ఇది ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా రూపొందించిన ప్రాథమిక అంచనాలేనని, ఉపాధి, ఆర్థిక గణాంకాల్లో మార్పులు వచ్చినప్పుడు దానికి అనుగుణంగా ఇది మారొచ్చని తెలిపింది.

గ్రామీణ ప్రాంతాల్లో పురోగతి అయినా!


గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కుటుంబాల జీవన ప్రమాణాలు ఇటీవలి కాలంలో మెరుగుపడ్డాయని ప్రపంచ బ్యాంక్ నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం వేగంగా తగ్గడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికీ పేద కుటుంబాల్లో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నారని నివేదిక తెలిపింది. ప్రధానంగా అక్కడ ఉత్పాదకత తక్కువగా ఉండటం, వ్యవసాయం కాకుండా ఇతర మెరుగైన ఉద్యోగాలు అందుబాటులో లేకపోవడం ప్రధాన సమస్యలు అని వివరించింది. దేశంలో పేద జనాభాలో దాదాపు 57 శాతం మంది ఉత్తర్ ప్రదేశ్ నుంచి బెంగాల్ వరకు విస్తరించిన రాష్ట్రాల్లోనే ఉన్నారని రిపోర్ట్ తెలిపింది. దేశవ్యాప్తంగా పేదరికాన్ని మరింత తగ్గించాలంటే ఈ రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం కీలకం అని సూచించింది.

యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం

ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర హోంమంత్రి అమిత్? షా శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే దీనిని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని వెల్లడించారు.

మమ్మల్ని ఎవరూ కదిలించలేరు!

ప్రస్తుతం యూపీలో బీజేపీ ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, దానిని ఎవరూ కదిలించలేరని అమిత్ షా అన్నారు. "యూపీ లో బీజేపీ ప్రభుత్వం అంగదుడి పాదం (కదిలించలేనిది) లాంటిది. దీనిని ఎవరూ కదిలించలేరు. బీజేపీ మళ్లీ యూపీలో ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు" అని పేర్కొన్నారు. మరోవైపు సమాజ్?వాదీ పార్టీ ఇకపై యూపీలో అధికారంలోకి రాదని అమిత్ షా అన్నారు. "అఖిలేశ్ బాబూ, గుర్తుంచుకోండి. వచ్చే 30 ఏళ్ల వరకు మీ పార్టీ ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ప్రజలు మీ మూడో తరానికి కూడా క్షమించరు" అని అన్నారు. ఈ సందర్భంగా 1990 అక్టోబర్ 30న అయోధ్యలో కరసేవకులపై పోలీసులు జరిపిన కాల్పులను అమిత్ షా ప్రస్తావించారు. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం పోరాడుతున్న కరసేవకులపై సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని ఆయన గుర్తు చేశారు. "నేను (సమాజ్‌వాదీ పార్టీ) వారిని అడగాలని అనుకుంటున్నాను. ఏ ప్రాతిపదికన మీరు ప్రభుత్వం ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారు మీరు రామభక్తులపై కాల్పులకు ఆదేశించారు. కానీ మేము రామమందిరాన్ని నిర్మించాం" అని పేర్కొన్నారు.



ఓటు చోరీపై ఏమన్నారంటే?

మరోవైపు విపక్షాలు చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలపై కూడా అమిత్ షా మండిపడ్డారు. వారిని మ్యాచ్ ఓడిపోయిన తర్వాత అంపైర్?ను నిందించే జట్టుతో పోల్చారు. "మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, వాళ్లు అంపైర్‌ను నిందిస్తున్నారు. ఓట్ చోరీ జరిగిందని ఆరోపిస్తున్నారు. పార్లమెంట్?లో ఈ అంశంపై చర్చకు బీజేపీ సిద్ధంగా ఉంది. ఈ రోజే వచ్చి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోనివ్వండి. మేము ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పడానికి సిద్ధంగాఉన్నాం. పార్లమెంట్‌లో చర్చ జరగనివ్వండి" అని అన్నారు.

కాగా, ఈ రోజు ఉత్తరప్రదేశ్‌లోని డాక్టర్ రామ్? మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని అమిత్ షా ప్రారంభించారు. తమ పార్టీ సిద్ధాంతకర్తలైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు ఆయన పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్? మౌర్య, బ్రజేశ్ పాఠక్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పౌరస్మృతిపై చర్చ

ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూసీసీని అమలు చేయాలని పలు రాష్ట్రాలకు చెందిన బీజేపీ నేతలు పిలుపునిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కూడా యూసీసీ అమలు గురించి మాట్లాడడం గమనార్హం. ఇటీవల అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ దేశవ్యాప్తంగా యూసీసీ అమలు చేయాలని పిలుపునిచ్చారు. యూసీసీ లేకపోవడం వల్ల ఎక్కువగా నష్టపోతున్న వారిలో ముస్లిం మహిళలు ఉన్నారని ఆయన అన్నారు. బహుభార్యత్వం లాంటి సమస్యలను పరిష్కరించడానికి ఉమ్మడి పౌరస్మృతి అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అసోంలో ఇప్పటికే యూసీసీని నోటిపై చేశామని ఆయన గుర్తు చేశారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ కూడా యూసీసీ ప్రస్తుతం చాలా అవసరమని వ్యాఖ్యానించారు. చట్టంలో ఏకరూపత తీసుకురావడానికి కేంద్ర పౌరస్మృతి ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ఇటీవల మాట్లాడుతూ, ఉత్తరాఖండ్, గుజరాత్‌ల తరహాలో తమ ప్రభుత్వం 6నెలల్లోగా లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు ప్రవేశపెట్టి, రాష్ట్రంలో యూసీసీని అమలు చేస్తామని ప్రకటించారు. అంతేకాదు బంగాల్? కోసం ఏకరూప పౌరస్మృతి ముసాయిదాను పరిశీలించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? రంజనా ప్రకాశ్ దేశాయ్? నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. బంగాల్ సర్కార్? ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, యూసీసీ ద్వారా వివాహం, విడాకులు, వారసత్వం, దత్తతకు సంబంధించిన విషయాల్లో అన్ని వర్గాల వారికి సమానంగా పౌరచట్టాలను వర్తింపజేస్తారు.

జనవరి 25 నుంచి జనగణన

భారతదేశ వ్యాప్తంగా 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనగణన మొదలవుతుందని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. అయితే ఎన్నికలు జరిగే ఉత్తర్‌ప్రదేశ్, మణిపుర్, గోవా, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో జనగణన ఉండదని స్పష్టం చేసింది. అలాగే మంచు కురిసే జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్‌ప్రదేశ్‌లోనూ జనగణన ఉందని పేర్కొంది. భారత రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీఐ), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణ్ జారీ చేసిన ప్రకారం, జనాభా గణనకు రిఫరెన్స్ తేదీగా 2027 మార్చి 1 అర్ధరాత్రి 12 గంటలుగా నిర్ణయించారు. ఆర్‌జీఐ ప్రకారం, జనగణన ప్రక్రియలో భాగంగా 2027 మార్చి 1 నుంచి మార్చి 5 వరకు 'సవరణ దశ' (రివిజినల్ రౌండ్) ఉంటుంది. ఇంటింటికీ తిరిగి జనాభాను లెక్కించే ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు, అంటే 2027 జనవరి 10 నుంచి జనవరి 24 వరకు ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే (సెల్ఫ్-ఎన్యూమరేషన్) అవకాశం కల్పిస్తారు.

రెండు దశల్లో గణన

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత జరుగుతున్న 8వ జనగణన ఇది. దీనిని రెండు దశల్లో నిర్వహిస్తారు. మొదటిది గృహాల జాబితా తయారీ, గృహ గణన, రెండోది జనాభా లెక్కింపు. ప్రతి పదేళ్లకు ఒకసారి జరిగాల్సిన ఈ ప్రక్రియ ఈసారి కాస్త లేటయ్యింది. వాస్తవానికి జగగణన 2021లోనే జరగాల్సి ఉండగా, కోవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఈ భారీ జనాభా గణన ప్రక్రియ కోసం కేంద్ర మంత్రివర్గం రూ.11,718 కోట్లు కేటాయించింది. వాస్తవానికి, గతంలోనే మణిపూర్‌లో 2027 జనాభా గణనకు సంబంధించి గృహాల జాబితా తయారీ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు =+× జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా గణన జరిగింది. అప్పుడు దేశ జనాభా 121 కోట్లుగా నమోదైంది; ఇందులో 62.32 కోట్ల మంది పురుషులు, 58.75 కోట్ల మంది మహిళలు ఉన్నారు. ఆ సమయంలో దేశంలో 24.95 కోట్ల కుటుంబాలు ఉన్నాయి

ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

దేశానికి అన్నదాతలే మూల స్తంభాలని, తన చివరి శ్వాస వరకు ప్రజా సేవలో పునరంకితమవుతానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన గుజరాత్‌లోని బనాస్కాంత జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా 'భారత్ బోవైన్ బ్రీడింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్'ను ప్రధాని ప్రారంభించారు. దీంతో పాటు రూ.14,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడారు. 'నా జీవితంలో చివరి క్షణం వరకు ప్రజల సేవలోనే నిమగ్నమై ఉంటాను. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తికి, కుటుంబంలోని ఏ తరంలోనూ కనీసం పంచాయతీ సర్పంచ్‌గా కూడా ఎవరూ పనిచేయని నేపథ్యం ఉన్న నాకు, మీరు మొదట గుజరాత్‌కు, ఆ తదనంతరం భారతావనికి సేవ చేసే గొప్ప బాధ్యతను, అవకాశాన్ని అప్పగించారు. నేను సాధించిన ప్రతి విజయానికి, పొందిన ప్రతి పురోగతికి మూలం దేశ ప్రజలే. ఈ దేశ ప్రజల రుణం నేను ఎప్పటికీ తీర్చుకోలేను. జీవితాంతం వారికి రుణపడి ఉంటాను' అని మోదీ అన్నారు.

విపత్తుల వేళ దుష్ప్రచారం

పశ్చిమాసియాలో తలెత్తిన ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల వేళ ప్రతిపక్షాలు అనుసరిస్తున్న వైఖరిపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఏదైనా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఆనందించే మనస్తత్వం ఉన్న కొందరు వ్యక్తులు మన మధ్యే ఉన్నారని మోదీ విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం తలెత్తిన సమయంలో దేశంలో తీవ్రస్థాయిలో ఎరువుల కొరత ఏర్పడుతుందని, వంటగ్యాస్ సరఫరా నిలిచిపోతుందంటూ కావాలని పుకార్లు సృష్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే ఏకైక లక్ష్యంగా ఈ అసత్య ప్రచారాలు చేశారని దుయ్యబట్టారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు ఆకాశాన్నంటినప్పటికీ, ఆ ధరల భారాన్ని భారతీయ రైతులపై పడకుండా కేంద్ర ప్రభుత్వం ఆ ఖర్చును భరించిందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా ఎరువులు, గ్యాస్ కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. "దేశంలోని ప్రతి రైతు, యువకుడు, ఆడబిడ్డ 'వికసిత భారత్' నిర్మాణ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. కానీ దురదృష్టవశాత్తూ ఇది కొందరికి నచ్చటం లేదు. దేశం కష్టాల్లో ఉంటే చూడాలనుకునే వాళ్లు దేశంపైకి ఏదైనా ఆపద వస్తే వారికి ఎంతో ఆనందం. ఇరాన్, గల్ఫ్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధమే దీనికి తాజా ఉదాహరణ. ఈ యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సమైక్యంగా సన్నద్ధమవుతుంటే.. వీళ్లు మాత్రం వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారు. కావాలనే తప్పుడు ప్రచారాలు సృష్టించారు. రైతులకు ఎరువులు దొరకవని భయపెట్టారు. కృత్రిమంగా క్యూలైన్లు సృష్టించి వాతావరణాన్ని చెడగొట్టారు. ఇకపై గ్యాస్ సిలిండర్లు దొరకవని మహిళలను భయపెట్టారు. దేశంలో అశాంతి, గందరగోళం సృష్టించడమే వారి లక్ష్యం"

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రధాని పునరుద్ఘాటించారు. దేశంలోని చిన్న, సన్నకారు రైతులకు ఆసరాగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 'పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి' పథకం ద్వారా రూ. 4.5 లక్షల కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసిందని వివరించారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, పశుసంవర్ధక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్తేజం అందిస్తున్నామని తెలిపారు. బనాస్కాంత జిల్లా వ్యవసాయ, సహకార రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రధాని ప్రత్యేకంగా మోదీ కొనియాడారు. ఇక్కడి రైతుల శ్రమ, పట్టుదల దేశానికే ఆదర్శమని చెప్పారు. బనాస్కాంత ప్రాంతంలో పండే బంగాళాదుంపలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. ఇక్కడి రైతు వద్దకు వచ్చి 'మేము బంగాళాదుంపల నుంచి బంగారం తయారు చేసి ఇస్తాం' అని చెప్పే ధైర్యం ఎవరూ చేయలేరన్నారు. ఎందుకంటే, తమ కష్టంతో బంగాళాదుంపల ద్వారా బంగారాన్ని ఎలా పండించాలో ఇక్కడి రైతులకు బాగా తెలుసని చెప్పారు.

కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై సుప్రీం కీలక నిర్ణయం

కృష్ణా- గోదావరి (కేజీ) బేసిన్ గ్యాస్ వివాదానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇతరుల మధ్య ఉన్న కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్‌ను ఏకైక మధ్యవర్తిగా నియమించింది. ఈ మధ్యవర్తిత్వానికి అన్ని పక్షాలు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చాయని వెల్లడించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఇతర న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎమ్. పంచోలిలతో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ నియామకాన్ని ప్రకటించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ముందుకు కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు కేసు విచారణకు వచ్చింది. ఈ వివాదానికి సంబంధించి అన్ని పక్షాలు ఒక ఆచరణాత్మక పరిష్కారాన్ని కనుగొనలేకపోయాయన్న సమాచారం ధర్మాసనం దృష్టికి చేరింది. ఈ కేసులో రిలయన్స్ ఇండస్ట్రీస్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. 'ఈ వివాదాన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకోగలమేమో చూద్దాం. ఈ కేసులో మీరు (సుప్రీంకోర్టునుద్దేశించి) ఎవరిని మధ్యవర్తిగా నియమించాలనుకుంటే వారిని నియమించండి' అని సిబల్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందించింది. కేజీ బేసిన్ వివాదానికి సంబంధించి మధ్యవర్తిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ పేరును ప్రతిపాదించింది. ఆమెకు ఉన్న కమర్షియల్ లిటిగేషన్ బ్యాక్‌గ్రౌండ్, పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని ఇరు పక్షాలు పరిష్కారం కోసం ప్రయత్నించాలని పిలుపునిచ్చింది. అలాగే ఇరుపక్షాలు సూచించిన ఇద్దరు నిపుణుల సహాయాన్ని తీసుకోవాలని మధ్యవర్తిని కోరతామని పేర్కొంది.

'వివాద పరిష్కారంలో మధ్యవర్తికి పూర్తిగా సహకరిస్తాం'

మరోవైపు, కేజీ బేసిన్ వివాదంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. తాము మధ్యవర్తికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇరు పక్షాలు మధ్యవర్తి ముందు తమ ప్రజెంటేషన్ ఇవ్వొచ్చని అన్నారు. మధ్యవర్తి ముందు పక్షాలు తమ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా కొంత సమయం కేటాయించాలని ధర్మాసనాన్ని కోరారు.

తుపాను బాధితుల కష్టం తెలుసు..
ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

యుద్ధప్రాతిపదికన చేపట్టి, వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు చేపట్టిన పర్యటనలో భాగంగా, రెండో రోజైన శుక్రవారం ఆయన పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.



పంటల బీమాతోనే రైతుకు ధీమా

నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన వరి పంట పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టంపై ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. “ప్రకృతి వైపరీత్యాలు మన చేతుల్లో లేవు. కానీ, నష్టం జరిగినప్పుడు బీమా ఉంటే రైతుకు ఆర్థికంగా భరోసా ఉంటుంది. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీకి అదనంగా బీమా పరిహారం రైతుకు అండగా నిలుస్తుంది” అని వివరించారు. పంట కాలువల్లో పూడిక కారణంగా నీటి ప్రవాహం సరిగా లేక పంటలు ముంపునకు గురవుతున్నాయని రైతులు సీఎం దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. గోదావరి డెల్టా కాలువల ఆధునీకరణకు రూ.3 వేల కోట్లు కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రైతులు ప్రకృతి సేద్యం వైపు దృష్టి సారిస్తే, పంటలకు మంచి డిమాండ్ వస్తుందని, ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు.

నేలకొరిగిన 15 వేల విద్యుత్ స్తంభాలు

తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, ఇది విద్యుత్ సరఫరాకు పెను సవాలుగా మారిందని సీఎం తెలిపారు. “రేపు సాయంత్రానికల్లా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తాం. తొలుత గృహ అవసరాలకు, ఆ తర్వాత వ్యవసాయానికి విద్యుత్ అందిస్తాం” అని ప్రకటించారు. అవసరమైతే తెలంగాణ నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పించి పనులు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. పునరుద్ధరణ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, కార్మికులతో కలిసి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టేందుకు సహకరించి వారిలో స్ఫూర్తి నింపారు. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిని, కార్మికులను ముఖ్యమంత్రి అభినందించారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు కూలిపోయాయని, వాటిని తొలగించి రవాణా వ్యవస్థను పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కమ్యూనికేషన్ వ్యవస్థకు అంతరాయం ఏర్పడిందని, వాటిని కూడా త్వరగా పునరుద్ధరిస్తామని తెలిపారు.

షెల్టర్లలో బాధితులకు భరోసా.. మత్స్యకారులకు హామీ

అనంతరం మొగల్తూరు మండలం మాట్రేవు గ్రామంలోని తుపాను పునరావాస కేంద్రాన్ని (షెల్టర్) ముఖ్యమంత్రి సందర్శించారు. గత నాలుగు రోజులుగా అక్కడే ఆశ్రయం పొందుతున్న మహిళలు, వృద్ధులు, చిన్నారులతో మాట్లాడారు. తుపాను తీరం దాటే సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపామని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని బాధితులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, “ప్రభుత్వం ముందుగానే హెచ్చరికలు జారీ చేసి, ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. మీ ప్రాణాలకు మాది భరోసా” అని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వశిష్ట గోదావరి ముఖద్వారం వద్ద పూడిక సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల వేటకు వెళ్లడం కష్టంగా మారిందని మత్స్యకారులు సీఎం దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆయన, సముద్ర ముఖద్వారం వద్ద పూడికను తొలగించి, మత్స్యకారులు సులభంగా వేట సాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

రూ.4,600 కోట్ల నష్టం.. కేంద్ర బృందం పర్యటన

షెల్టర్ సందర్శన అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. ‘అర్నబ్’ తుపాను ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించానని, ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలనిచ్చాయని అన్నారు.

“రాత్రంతా సమీక్షలు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేశాం. గతంతో పోలిస్తే ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగాం. అయినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఏడుగురు మరణించడం బాధాకరం” అని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామని తెలిపారు. తుపాను వల్ల ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రానికి రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లిందని, ఈ మేరకు కేంద్రానికి నివేదిక పంపామని చెప్పారు. పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేసి మరో నివేదిక అందిస్తామని, నష్ట తీవ్రతను పరిశీలించేందుకు కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటిస్తోందని వెల్లడించారు.

బాధితులకు నిత్యావసరాలు, రైతులకు నిధులు

తుపాను కష్టకాలంలోనూ రైతులకు అండగా నిలుస్తూ, పీఎం కిసాన్--అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేశామని సీఎం ప్రకటించారు. తుపాను బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు కందిపప్పు, వంటనూనె, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సహాయక శిబిరాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ అందేలా చర్యలు తీసుకున్నామని, తుపాను వల్ల నష్టపోయిన చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం బాధితులకు ఆయన స్వయంగా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

నవంబర్ 20 వరకు గడువు పొడిగింపు

-మొదటిపేజీ తరువాయి

ప్రక్రియకు జూలై ఒకటి అర్హత తేదీగా పరిగణిస్తూ, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా జూలై 31న ప్రకటించామన్నారు. అక్టోబర్ 22 వరకు క్లెయిమ్?లు, అభ్యంతరాలను స్వీకరించి 30న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని తొలుత నిర్ణయించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వులతో నవంబర్ 20 వరకు క్లెయిమ్‌లను, అభ్యంతరాలు తీసుకోనున్నట్టు వివరించారు. నవంబర్ 30న సర్ పూర్తయ్యాక ఓటర్ల జాబితాలను వెల్లడిస్తామని వివేక్ యాదవ్ తెలిపారు.

6 రాష్ట్రాల్లో సవరణ

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో పారదర్శకత పెంచడం, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హులు, డూప్లికేట్ ఓట్లను గుర్తించడం లక్ష్యంగా ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ చేపట్టింది. ఇప్పటికే బిహార్, బంగాల్, తమిళనాడు, కేరళం, ఉత్తర్?ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ముగిసింది ప్రస్తుతం మూడో దశలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దిల్లీ, హరియాణా, మహారాష్ట్ర, నాగాలాండ్‌లలో ఈ ఏడాది మే 14న సర్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ దశ పూర్తయితే జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, లద్దాఖ్ మినహా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ పూర్తైనట్లు అవుతుంది.

ఆయా రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల అభ్యర్థనల మేరకు గడువు పొడిగించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హరియాణా, మహారాష్ట్ర, నాగాలాండ్‌లలో నవంబరు 30న తుది జాబితా ప్రచురించనున్నారు. ఈ మేరకు సవరించిన షెడ్యూల్?పై కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే దిల్లీలో మాత్రం డిసెంబరు 12 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించారు. ఓటర్ల తుది జాబితాను డిసెంబరు 22న విడుదల చేయనున్నారు. ఈ దశ పూర్తయితే జమ్ముకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, లద్దాఖ్ మినహా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తవుతుంది.

మత్స్యకారుల సమస్యలపై చర్చ

-మొదటిపేజీ తరువాయి

సిద్ధం చేయాలి. దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన ఉంటుంది. ఉప్పాడ తీరప్రాంత రక్షణ గోడ పనులు వేగవంతం చేయాలి. మత్స్యకారుల సమస్యలపై స్వయంగా అధ్యయనం చేస్తా.” కాకినాడను అతలాకుతలం చేసిన అర్నబ్ : అర్నబ్ తుపాను కాకినాడ నగరాన్ని అతలాకుతలం చేసింది. తుపాను ప్రభావంతో వీచిన భారీ ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు నేలకొరిగి విద్యుత్ తీగలపై పడటంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తుపాను ప్రభావం తగ్గి మూడు రోజులు గడుస్తున్నా నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఇంకా పూర్తిస్థాయిలో పునరుద్ధరణ కాలేదు. మూడు రోజులుగా కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో అలల తాకిడికి తీరం కోతకు గురైంది. ఇటీవల ఎత్తుగా నిర్మించిన రాళ్లగట్టును సైతం అలలు దాటుకుని విరుచుకుపడ్డాయి. ఉప్పాడ సమీపంలోని కొత్తపట్నం, కొత్తపేట, పల్లిలపేట, సుబ్బంపేట, రంగంపేటతో పాటు ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు చాలా ప్రదేశాల్లో పూర్తిగా దెబ్బతింది. రాకపోకలు స్తంభించిపోయాయి.

54,435 హెక్టార్లలో పంటలు నష్టం

మరోవైపు అర్నబ్ తుపాన్ రైతన్నల ఆశలను గల్లంతు చేసింది. కాకినాడ జిల్లాలో కురిసిన వర్షం, బలమైన ఈదురుగాలుల కారణంగా జిల్లాలో 54,435 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ పంటలకు సంబంధించి 4,183 హెక్టార్లలో వరి, 720 హెక్టార్లలో మినుము, అయిదు హెక్టార్లలో పత్తి, రెండు హెక్టార్లలో పెసర పంటకు నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. 21 మండలాల పరిధిలోని వ్యవసాయ పంట నష్టాల అంచనాపై గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. కొన్నిచోట్ల పంట పూర్తిగా నీటమునగగా, మరికొన్ని ఈదురుగాలుల వల్ల పడిపోయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

1న పుర పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా

-మొదటిపేజీ తరువాయి



ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల సంఘం హెచ్చరించింది. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చింది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరింది.

12,244 కేంద్రాల్లో 1న పోలింగ్

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. 12,244 కేంద్రాల్లో 1న ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభవుతుంది. 1.03 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్‌కు అవసరమైన సామగ్రిని కార్పొరేషన్లు, మున్సిపల్ కార్యాలయాలకు అధికారులు పంపించారు. వీటిని ఈనెల 31న పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో తరలించనున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో నామినేషన్? వేసిన అభ్యర్థులు ప్రచారాలు ముమ్మరంగా చేస్తున్నారు. చాలా చోట్ల కూటమి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. ఈ ప్రక్రియలో వైఎస్సార్సీపీ చతికిలబడిందని రాజకీయ నిపుణులు వెల్లడిస్తున్నారు.

మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట

రాజమండ్రి : వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం వల్ల నిత్యావసర సరుకుల ధరలు నింగినంటుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయంగా, దేశీయంగా పెరిగిన ద్రవ్యోల్బణ భారాన్ని సామాన్యులపై పడకుండా నిరోధించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారు. రాబోయే దీపావళి పండుగ నుంచే రాష్ట్రంలోని పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా రేషన్ షాపుల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్ ధరల కంటే సగానికి పైగా తక్కువ రేటుకే అందుబాటులోకి తేవాలని పౌరసరఫరాల శాఖను ఆదేశించారు.ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25 కే పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్ నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహిణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.

ఏలూరు మేయర్ పీఠం కోసం హోరాహోరీ

ఏలూరు : ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల్లో అమలులోకి వచ్చిన ప్రత్యక్ష ఎన్నికల విధానంతో ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠం కోసం హోరాహోరీ సమరం నడుస్తోంది. కూటమి పొత్తు ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన ఈ మేయర్ స్థానానికి ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలవగా.. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గంటా మోహన్ రావు ప్రత్యర్థిగా తలపడుతున్నారు.కూటమి అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికి స్థానిక రాజకీయాల్లో దశాబ్దాల క్షేత్రస్థాయి అనుభవం అతిపెద్ద బలం. గతంలో సుదీర్ఘకాలం టీడీపీలో ఉండి, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఆయనకుంది. 2019 నుంచి ఏలూరు జనసేన ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ పార్టీ కేడర్‌ను నిర్మించడంతో పాటు, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్‌గా కార్మిక, ప్రజా సంఘాలతో ఆయనకు బలమైన అనుబంధం ఉంది. దీనికితోడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చరిష్మా, టీడీపీ-జనసేన సంప్రదాయ కాపు, బీసీ, బలిజ ఓటు బ్యాంకు ఒక్కతాటిపైకి రావడం ఆయనకు కొండంత అడ్వాంటేజ్. అయితే, ఏలూరు మేయర్ సీటు తమకే కావాలంటూ ప్రారంభంలో స్థానిక టీడీపీ కేడర్, ఆశావహులు వ్యక్తం చేసిన తీవ్ర అసంతృప్తి, ఎమ్మెల్యే బడేటి చంటి వర్గంతో సమన్వయం సాధించడంలో తొలుత ఎదురైన అంతర్గత అసంతృప్తి అప్పలనాయుడికి కొంత ప్రతిబంధకంగా మారాయి.మరోవైపు వైసీపీ అభ్యర్థి గంటా మోహన్ రావు కూడా నగరంలో బలమైన ఆర్థిక, సామాజిక వనరులున్న నాయకుడిగా బరిలోకి దిగారు. నగరంలోని బీసీ వర్గాలతో పాటు, సంప్రదాయంగా వైసీపీ వెన్నంటి నిలిచే మైనార్టీ, ఎస్సీ , కొన్ని కార్మిక వాడల ఓటు బ్యాంకుపై ఆయన ప్రధానంగా ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమలైన సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుస్తూ, ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రచారం చేస్తూ కేడర్‌ను మోహరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, గత మున్సిపల్ పాలకవర్గంపై ఏలూరు ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, గతంలో నగరంలో తాగునీటి కాలుష్యంతో పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురైన చేదు జ్ఞాపకాలు ఇప్పటికీ నగరవాసుల మదిలో ఉండటం వైసీపీకి అతిపెద్ద మైనస్. అదీగాక, ఓటమి భయంతో నగరానికి చెందిన మాజీ మంత్రులు, కీలక వైసీపీ నేతలు ప్రచారానికి మొహం చాటేయడం, ఆయనకు పూర్తిస్థాయి అంగబలం కరువవ్వడం ప్రధాన బలహీనతగా మారింది.ఈ ఎన్నికల్లో డివిజన్ల స్థాయిలో కార్పొరేటర్ అభ్యర్థుల బలం మేయర్ పోరును ప్రత్యక్షంగా శాసిస్తోంది. నగరంలోని 62 డివిజన్లలో దాదాపు అన్ని చోట్లా కూటమి శ్రేణులు ముందస్తుగా సమన్వయ కమిటీలు వేసుకుని, బూత్ లెవల్ ప్రచారంలో స్పష్టమైన పైచేయి సాధించాయి. గతంలో తమ మధ్య ఉన్న అసంతృప్తులను పక్కనబెట్టి.. టీడీపీ ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జనసేన నేతలు ఏకతాటిపైకి వచ్చి అప్పలనాయుడి తరఫున ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు, వైసీపీకి చాలా డివిజన్లలో సమర్థులైన కార్పొరేటర్ అభ్యర్థులే దొరక్కపోవడం, బరిలో ఉన్నవారు సైతం సొంత ఖర్చులతో రిస్క్ తీసుకోలేక చతికిలపడటం మేయర్ అభ్యర్థి గంటా మోహన్ రావుకు క్షేత్రస్థాయిలో గొడ్డలిపెట్టుగా మారింది. సామాజిక సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. ఏలూరు నగరంలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న బీసీ, కాపు, వైశ్య, ఉద్యోగ వర్గాలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి ఎజెండా, పెన్షన్ల పెంపు, దీపం-2' వంటి సంక్షేమ పథకాల వైపే స్పష్టంగా మొగ్గుచూపుతున్నాయి. అప్పలనాయుడికున్న క్లీన్ ఇమేజ్, స్థానిక నాయకత్వ పట్టు ఆయనకు సాధారణ తటస్థ ఓటర్లలోనూ ఆదరణ తెచ్చిపెడుతోంది. వైసీపీ కేవలం తమ పాత సంప్రదాయ ఓట్లను మాత్రమే నిలుపుకోగలుగుతుండగా, కొత్తగా ఓటర్లను ఆకర్షించే అంశాలేవీ ఆ పార్టీ వద్ద లేకపోవడం ప్రచారంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.మేయర్ ప్రత్యక్ష పోరులో కూటమి-జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికే దాదాపు 65 నుంచి 70 శాతం మేర స్పష్టమైన విజయావకాశాలు కనిపిస్తున్నాయి. టికెట్ కేటాయింపు సమయంలో తలెత్తిన విభేదాలను అధిగమించి కూటమి శ్రేణులు ఏకతాటిపైకి రావడం ఆయనకు అతిపెద్ద రక్షాకవచంగా మారింది. దీంతో గంటా మోహన్ రావు గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుని, అక్కడ జనసేన జెండా ఎగరడం దాదాపు లాంఛనమేనని అనుకోవచ్చు.



కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి:





ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

జీలుగుమిల్లి(మీ వార్త ప్రతినిధి) జీలుగుమిల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గౌడ సంఘం నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం జీలుగుమిల్లి, పి. రాజవరం గ్రామాల్లో కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జీలుగుమిల్లి మండలం జెడ్పీటీసీ అభ్యర్థి కుంజా నాగమణి, జీలుగుమిల్లి ఎంపీటీసీ అభ్యర్థిని కారం సుజాత, తాటియాకులగూడెం ఎంపీటీసీ అభ్యర్థిని జాస్తి హేమ విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు ఇవ్వాలని కోరారు.అనంతరం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరుతూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కూటమి నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన కార్యదర్శి గెడ్డమనగు రవి, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, రూపా సత్యనారాయణ, కోలా మధు, చిర్రి వెంకటేశ్వరరావు, చిర్రి శ్రీనివాస్, కూరం వెంకటేష్, ఉలవల శివ, నరేంద్ర, ఉలవల ముత్యం, కొప్పుల కృష్ణమోహన్, చిట్టిబొమ్మ సతీష్, కక్కిరాల మురళి, మధు, జాస్తి సత్యనారాయణ, గుడిపాటి పుల్లారావు, సూరిశెట్టి మహేష్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి





జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) అర్నబ్ తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం. పార్టీ మండల కార్యదర్శి సాగిన ధర్మన్నడాల్, సిపిఎం పార్టీ గేమ్మెలి ఎంపీటీసీ అభ్యర్థి గబ్బిడి శాంతి డిమాండ్ చేశారు. గెమ్మిలి పంచాయతీ రామచంద్రపాలెం, గ్రామంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పర్యటనలో భాగంగా అర్నబ్ తుఫాను ప్రభావంతో పంట నష్టపోయిన వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ధర్మన్న పడాలు మాట్లాడుతూ, మండలంలో అర్నబ్ తుపాను కారణంగా చాలామంది పంట పొలాలు, కాఫీ తోటలు, నష్టపోవడం జరిగిందనీ , జి మాడుగుల మండలాని కరువు మండలంగా ప్రకటించి, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20,000 రూపాయలు .చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంట నష్టపోయిన రైతులు సాగిన రాంబాబు, సెర్రేకి సింహాచలం, సిపిఎం పార్టీ నాయకులు వనుగు సన్యాసి దొర, సలుగు సత్తిబాబు, సలుగు పెద్ది పడాల్, గబ్బిడి ఈశ్వరరావు, అర్లబు సత్యనారాయణ, సిరిగం శ్రీహరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
అభినందనలతో.....సాగిన ధర్మపన్నడాల్.
సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి మాడుగుల.

ఘంటసాల నీట మునిగిన పొలాలను వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

మచిలీపట్నం అక్టోబర్ 30(మీ వార్త ప్రతినిధి) ఆచార్య ఎన్ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, శాస్త్రవేత్తల బృందం, డా.కే.నాగేంద్ర, ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం, మచిలీపట్నం డా.డి.మోహన రెడ్డి (కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్), డా. డి.సంపత్ కుమార్ (డీన్ ఆఫ్ స్టూడెంట్ ఏఫ్ఫైర్స్), డా.యం.వెంకట లక్ష్మి (సస్య పోషణ), కే.వి.కే, ఘంటసాల నీట మునిగిన వరి పొలాలను కుడూరు, కొప్పలి గ్రామం, పెడన మండలం సందర్శించారు. ఇందులో భాగంగా ప్రస్తుత కాలంలో వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలీ. పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉంది. వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు: కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను వర్షం నుంచి రక్షించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. పంట కోత పూర్తయిన ప్రాంతంలో ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేసుకోవాలి. పొలంలో అదనపు వర్షపు నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువలు సిద్ధం చేయాలి. కోసిన పనలను పొలంలో వదిలేయకుండా సురక్షితమైన ఎత్తైన ప్రదేశానికి తరలించాలి. నీరు తీసిన తర్వాత పంటను పరిశీలించి, తెగుళ్లు లేదా పురుగు లక్షణాలు కనిపించినప్పుడు శాస్త్రవేత్తలు లేదా వ్యవసాయ అధికారుల సలహాలతో తగిన చర్యలు తీసుకోవాలి.



పొలాల్లో నిల్వ నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపాలి. వర్షాల అనంతరం మురుగునీటిని బయటకు పంపిన తర్వాత ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి. కాండం కుళ్లు తెగులు లేదా పొట్ట కుళ్లు తెగులు లక్షణాలు కనిపించిన వెంటనే హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా వ్యాలిడమైసిన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.అంతేకాకుండా, తేమ ఎక్కువగా ఉన్నప్పుడు మానిపండు తెగులు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. అలానే రైతు సోదరులకు రియా,కే.వి.కే, ఘంటశాల (7948501122) కి కాల్ చేయడం ద్వారా అధిక వర్షాల వలన పంట లో గల సమస్యల నుండి సవరణ చర్యలు అందుబాటులో ఉన్నది అని వివరించారు. ఇందులో అభ్యుదయ రైతులు మరియు శ్రీ. డి. శ్రీనివాస్ రావు (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్), శ్రీ.బి.ఫణీంద్ర (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు

రాచన్నగూడెం పంచాయతీని అభివృద్ధి చేస్తా.

కూటమి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి తోట వెంకటరమణ.

జీలుగుమిల్లి .(మీ వార్త ప్రతినిధి) మండలంలోని రాచన్నగూడెం కూటమి టిడిపి ఎంపిటిసి అభ్యర్థి తోట వెంకటరమణ ప్రచారంలో దూసుకుపోతున్నారు, శుక్రవారం పలు గ్రామాలలో ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటేసి అఖండ విజయంతో గెలిపించాలని కోరుతున్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీటీసీ అభ్యర్థిగా తను పోటీ చేస్తున్నానని ప్రజలు తనకు ఒక అవకాశం కల్పించాలని కోరారు. పంచాయతీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, అలాగే ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వచ్చిన అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూస్తామన్నారు. మండల నాయకుల సహకారంతో, ఎంపీటీసీగా పోటీ చేసే అవకాశం వచ్చిందని ఆమె తెలిపారు, ఎంపీటీసీగా మరోసారి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు , ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులుమోలు శివాజీ. పూసం ఉదయ్. నట్టే నరసింహారావు. ఆలుబోయిన సురేష్. పులుమోలు వేణు. అల్లి గిరి. గడ్డం గేడ్డం సత్యనారాయణ. జక్కుల వెంకటేష్. కుమ్మరపల్లి రాంబాబు. మాజీ సర్పంచ్ మడకం లక్ష్ముడు. గెడ్డం సత్యనారాయణ. తోట పండు. నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శుక్రవారం డ్రై డే కార్యక్రమం -- ఆరోగ్య అవగాహన కార్యక్రమం



మచిలీపట్నం అక్టోబర్ 30(మీ వార్త ప్రతినిధి) జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు, మచిలీపట్నం పరిధిలోని యు పి హెచ్ సి -- నారాయణపురం, 50వ సచివాలయ ప్రాంతంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీ రాఘవేంద్ర గారు, శ్రీ సూరిబాబు గారు, హెల్త్ అసిస్టెంట్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమంలో నిర్వహించిన ముఖ్యమైన పనులు: ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై ఆరోగ్య అవగాహన కల్పించడం. దోమల లార్వా వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం పి డి పి ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, నీటి నిల్వ పాత్రలను శుభ్రపరచడం గురించి ప్రజలకు సూచనలు ఇవ్వడం. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం. ప్రజలకు విజ్ఞప్తి: ప్రతి శుక్రవారం మీ ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోండి. నిల్వ నీటిని తొలగించండి, నీటి పాత్రలను శుభ్రపరచండి. దోమల పెరుగుదలను అరికట్టి, మీ కుటుంబాన్ని మరియు సమాజాన్ని సీజనల్ వ్యాధుల నుంచి రక్షించుకోండి.“పరిశుభ్రమైన పరిసరాలు -- ఆరోగ్యకరమైన జీవితం.”

తుఫాన్ ప్రభావంతో జిమాడుగుల విద్యుత్ శాఖకు ఆరు లక్షల నష్టం



జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) అర్నబ్ తుఫాన్ ప్రభావంతో జి మాడుగుల మండలంలో విద్యుత్ శాఖకు సుమారు ఆరు లక్షల రూపాయలు నష్టం వాటిలిందని. ఏపీ ఈపీడీసీఎల్. జిమాడుగుల విద్యుత్ శాఖ ఏ ఈ. రమణ తెలిపారు. అర్నబ్ తుఫాన్ ప్రభావంతో జిమాడుగుల మండలంలో పలు పంచాయతీలలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వీటిలో ,హెచ్ టి లైన్ల లో 16 , ఎల్ టి లైన్లో 8 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని. రెండు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయాయని, 1.5కి.మీ విద్యుత్ వైర్లు, 1.12కి. మీ కేబుల్ వైర్లు తెగిపోయాయని తెలిపారు. తక్షణ చర్యల్లో భాగంగా విద్యుత్ శాఖ సిబ్బంది విరిగిపడిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి, విద్యుత్ వైర్లు తెగి పడిన చోట కొత్త వైర్లు వేసి , పాత ట్రాన్స్ఫార్మర్లు స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందనీ, మండలంలోని అన్ని గ్రామాలకు త్వరితగతిన విద్యుత్ సరఫరా అందించడం జరిగిందని తెలిపారు..

ఆదరించండి...మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం.

రెంటపల్లిలో వైసీపీ జడ్పీటిసి అభ్యర్థి ఎన్నికల ప్రచారం.



పుల్లలచెరువు, అక్టోబర్30(మీ వార్త) పుల్లలచెరువు మండలంలోని రెంటపల్లిలో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి ఆవుల కోటి వీరారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, వారి ఆదరాభిమానాలను చూరగొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనని జడ్పిటిసి గా గెలిపిస్తే ఇక్కడి ప్రజా సమస్యలపై ఎలుగెత్తి, పోరాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఓటర్లకు ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు, లింగంగుంట్ల రాములు, ఎల్లారెడ్డి రోసి రెడ్డి, మల్లెల వెంకటరెడ్డి, మండల, గ్రామ స్థాయి నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కూటమి తరపున జడ్పీటీసీ అభ్యర్థి అచ్చయ్యను గెలిపించండి.

సుద్దకురవతండాలో కూటమి నాయకుల విస్తృత ప్రచారం.




పుల్లలచెరువు, అక్టోబర్ 30(మీ వార్త) వచ్చే నెల 5వ తేదీన జరగనున్న జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి కొటారి. అచ్చయ్యను గెలిపించాలని కోరుతూ పుల్లలచెరువు మండలం సుద్దకురవ తండాలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండల టీడీపీ అధ్యక్షులు పోట్ల గోవింద్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి వెళ్లి కూటమి అభ్యర్థి కొటారి అచ్చయ్యకు గాజు గ్లాసు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో సుద్దకురవ తండా టీడీపీ నాయకులు హనుమంతు నాయక్ పుల్లలచెరువు మండల బీజేపీ అధ్యక్షుడు నక్కా యోగేశ్వరావు మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. మహబూబ్ బాషా, బడిపాటి టైటాన్, సుధాకర్, జాను, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయినవిల్లి మండల జడ్పీటీసీ,ఎంపీటీసీ కూటమి అభ్యర్థులను గెలిపించండి:మద్దాల

గంగుమళ్ళ స్వగృహంలో మర్యాదపూర్వక భేటీ

అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 30
అయినవిల్లి: అయినవిల్లి మండల జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను జడ్పీటీసీ అభ్యర్థిని శ్రీమతి మద్దాల శివరామ మంగాదేవి(రమ)ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, అంబాజీపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు మండలవ్యాప్త పర్యటనలో భాగంగా ఆయన కె.జగన్నాధపురం గ్రామంలో జడ్పీటీసీ మాజీ సభ్యురాలు,సామాజిక స్వచ్ఛంద సేవకులు శ్రీమతి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ, మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు,సామాజిక స్వచ్ఛంద సేవకుడు గంగుమళ్ళ శ్రీనివాస్ దంపతుల స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానిక ఎన్నికల నేపథ్యంలో తన కోడలు మద్దాల రమ అభ్యర్థిత్వానికి మండల వ్యాప్తంగా గ్రామలలో ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతు అందించి ప్రచార బాధ్యతలు వహించాలని వారు కోరారు.ఈ సందర్భంగా మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ,రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు,చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి "చెప్పాం--చేశాం" అనే నినాదం ప్రాధాన్యతను వివరించారు.ప్రజలకు ఇచ్చిన మాటను



నిలబెట్టుకోవడం,అభివృద్ధి కార్యక్రమాలను ఆచరణలో చూపించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు.అయినవిల్లి మండల ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పోటీ చేస్తున్న మండల ప్రజలు,కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,శ్రేయోభిలాషులు తమ మద్దతు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కూటమి పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేస్తూ,ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు.ప్రజల ఆదరణ,సహకారంతోఎంపీటీసీ లకు జడ్పీటీసీ అభ్యర్థులను మద్దాల రమకు అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అభ్యర్థించారు.అనంతరం మద్దాల ను శ్రీనివాస్ దంపతుల సమక్షంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు,మండల అధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు(బాబీ మాస్టారు)యనమదల వెంకటరమణ, టిడిపి నాయకులు వల్లభరెడ్డి సూరిబాబు,జనసేన నాయకులు,కార్యకర్తలు కూటమి విజయాన్ని కాంక్షిస్తూ దుశ్శలువతో సత్కరించి పూలమాలతో సన్మానించారు.

పోలవరం రెండో సెగ్మెంట్‌లో కూటమి ప్రచార హోరు!

ప్రజల్లోకి దూసుకెళ్తున్న ఎంపీటీసీ అభ్యర్థి ఎడ్ల పెంటయ్య (వినోద్) -- విజయమే లక్ష్యంగా కూటమి నాయకుల విస్తృత ప్రచారం



పోలవరం అక్టోబర్ 30 (మీ వార్త విలేఖరి) పోలవరం మండలంలోని రెండో సెగ్మెంట్‌లో ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. కూటమి అభ్యర్థి ఎడ్ల పెంటయ్య(వినోద్) తన ప్రచారంతో ముందుకు దూసుకుపోతున్నారు. శుక్రవారం ఉప్పెన శెట్టి వారి వీధిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, కూటమి అభ్యర్థి ఎడ్ల పెంటయ్య (వినోద్)కు మద్దతు తెలపాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, రెండో సెగ్మెంట్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని అభ్యర్థి ప్రజలకు వివరించారు. మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ మాట్లాడుతూ కూటమి బలంతో, నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణతో ఎడ్ల పెంటయ్య (వినోద్)ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఉప్పెన శెట్టి వారి వీధిలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. రెండో సెగ్మెంట్‌లో ఎడ్ల వినోద్ ప్రచార జోరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

గూడూరు మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో

కూటమి నాయకులతో కలిసి పాల్గొన్న పెడన ఎమ్మెల్యే కాగిత

గూడూరు అక్టోబర్ 30(మీ వార్త ప్రతినిధి)
గూడూరు మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ,ఈ సందర్భంగా గూడూరు జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి చోడగం నాంచారమ్మ ని, ఎంపీపీ అభ్యర్థి శ్రీ బొల్లా రాజేష్ ని, గూడూరు మండలంలోని ఎంపీటీసీ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ, సైకిల్, గ్లాస్ గుర్తులపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను ఘన విజయం సాధించేలా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, పెడన నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటి వద్ద లభించిన ఆత్మీయ స్వాగతం, యువత, మహిళలు, పెద్దల నుంచి వ్యక్తమైన ఆదరణ, మద్దతు ఎంతో ఆనందాన్ని కలిగించాయి. ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్ పి టి సి అభ్యర్థి నార్ని బసవయ్య , బట్ట శివకృష్ణ, కట్ట కోటేశ్వరావు , బళ్ల సుబ్బ నాగన్న , జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు సుంకర అంజి బాబు , దాసరి గాయత్రి, పెరిశెట్టి విజయ్ కొటారి సాయికిరణ్ , మెరుగు శ్రీకాంత్, బాలెం కుమార



స్వామి, ఐ టీడీపీ హరి, కారిచర్ల వంశీ, కొమ్మన జవహర్లాల్,కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చింతలపూడి , (మీ వార్త ప్రతినిధి) అక్టోబర్ 30
ఎర్రగుంటపల్లి పీహెచ్సీ వైద్యాధికారి పర్యవేక్షణలో చింతలపూడి సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో రేచర్ల గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్నాబ్ తుఫాను వలన తదనంతర ఆరోగ్య కార్యక్రమములను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేశారు.. ఇంటి చుట్టుపక్కల నీటి నిలవలు లేకుండా చూసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా పరిశుభ్రతను పాటించాలని . తద్వారా దోమలు వలన డెంగు మలేరియా చికెన్ గున్య వంటి వ్యాధులు మరియు నీటి కలుషితం వలన కలిగే టైఫాయిడ్ డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి నీటి నిలవల్లేకుండా నీటి తొట్టెలు కూలర్లు ఇంటి లోపల ఉండే ఫ్రైజ్ లలో నీరు నిల్వ లేకుండా శుభ్రం చేయవలెనని తెలియజేశారు నీటి నిలువలు ఉండే ప్రాంతాలలో చిత్తడి గా ఉండే ప్రదేశాలలో గ్రామపంచాయతీ సిబ్బంది బ్లీచింగ్ చల్లించడం థామోపస్ మందును స్ప్రేయింగ్ స్ప్రేయింగ్ చేయించడం చేయవలెనని పంచాయతీ అధికారులకు తెలియజేయడం జరిగింది. మండలంలోని ప్రతి



పంచాయతీలు విధిగా తుఫాను తథాంతర పరిశుభ్రత కార్యక్రమంలో పాటించి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం రేచర్ల జిల్లా పరిషత్ స్కూల్ సందర్శించి పిల్లలకు సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించడం తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వంటి కార్యక్రమాలను వివరించారు.అనంతరం అందరికీ కరపత్రాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఉమ్మడి రాజారావు కందుకూరు శ్రీను హై స్కూల్ హెచ్ఎం వెంకటరెడ్డి స్కూల్ సిబ్బంది ఏఎన్ఎం విజయలక్ష్మి, సువర్ణ లిల్లి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజలకు వెలుగు ఇవ్వడానికి చీకటిలో విద్యుత్ పునరుద్ధరణ పనులు.

రౌతులపూడి అక్టోబర్ 30:(మీ వార్త న్యూస్ ప్రతినిధి) మండల వ్యాప్తంగా ఆర్నాబ్ తుఫాను విద్యుత్ శాఖకు కలిగించిన విధ్వంసం అత్యంత దారుణంగా ఉండడంతో విద్యుత్ శాఖ పునరుద్ధరణ పనులను మొదలుపెట్టింది. విద్యుత్ శాఖ బి సూర్యనారాయణ తన సిబ్బందితో కలిసి రాత్రి పగలు కష్టపడి విద్యుత్ పునరుద్ధరణ పనులు నిర్వహిస్తున్నారు.11 కె వి ఫీడర్లో స్తంభాలు విరిగిపోవడంతో ఎ ఇ సూర్యనారాయణ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. వైరులకు అడ్డుగా ఉన్న చెట్లను నరికి తుఫాను ప్రభావంతో పడిపోయిన చెట్లను తొలగిస్తున్నారు.



గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా. చాట్రాతి ప్రసాద్.



జీలుగుమిల్లి .(మీ వార్త ప్రతినిధి) స్వతంత్ర ఎంపీటీసీ అభ్యర్థి చాట్రాతి ప్రసాద్ ప్రచారంలో దూసుకుపోతున్నారు, శుక్రవారం గ్రామాలలో ప్రచారంలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. అభివృద్ధి పనులు వివరిస్తూ తనకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ., ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ఎంపీటీసీ అభ్యర్థిగా తను పోటీ చేస్తున్నానని కుండ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలు తనకు ఒక అవకాశం కల్పించాలని కోరారు. పంచాయతీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, అలాగే ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు.ఎంపీటీసీగా మీ అమూల్యమైన ఓటును కుండ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ., ఈ కార్యక్రమంలో కొండపల్లి ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

భీమవరం గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్...

ప్రజలతో ముఖాముఖి అందుతున్న సేవలపై ఆరా..

రంపచోడవరం,అక్టోబర్ 30(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):
పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ శుక్రవారం ఉదయం రంపచోడవరం మండలంలోని భీమవరం గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు,గ్రామంలో నెలకొన్న పరిస్థితులు, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి,సంబంధిత అంశాలపై అధికారులతో చర్చించారు.అనంతరం గ్రామ పరిధిలోని కాలువను పరిశీలించి, అక్కడ కల్వర్టు నిర్మాణానికి సంబంధించిన అంశాలను సమీక్షించారు.అకాల వర్షాలు, ప్రకృతి విపత్తుల సమయంలో నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడకుండా, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోకుండా ముందస్తు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని సూచించారు. వర్షపు నీరు సజావుగా వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టి, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కల్వర్టు నిర్మాణ పనులను చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వివి-జీ- రామ్ జీ(డ్వామా)సిబ్బందికి కలెక్టర్ సూచించారు.అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని



సందర్శించిన కలెక్టర్ చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు.వారి ఆరోగ్యం, పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆటపాటలు, అభ్యసన కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారంతో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్య, ఆహ్లాదకరమైన అభ్యసన వాతావరణం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, వారికి అందించే సేవల్లో నాణ్యతను నిరంతరం కొనసాగించాలని సిబ్బందికి



సూచించారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి చోడగం నాంచారమ్మ , కూటమి బలపరిచిన ఎంపిటిసి అభ్యర్థి చిన్న స్వామి



గూడూరు అక్టోబర్ 30(మీ వార్త ప్రతినిధి) ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ ప్రచార ర్యాలీలో గూడూరు మండలం కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి చోడగం నాంచారమ్మ , కూటమి బలపరిచిన ఎంపిటిసి అభ్యర్థులు అందరితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసిన పెడన నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ మరియు జనసేన పార్టీ సమన్వయకర్తలైన శ్రీ అంకెం లక్ష్మీ శ్రీనివాస్ గారు ,శ్రీ లింగం నాగేశ్వరరావు మరియు శ్రీ వికృతి శ్రీనివాస్ బాబు ఈ ర్యాలీలో కూటమి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు మరియు స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పోసిన గోపి, పేరం రాజు, జున్ను ప్రసాద్, తుమ్మా వాకలయ్య,పేరే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు ఓటేయ్యండి...







కూటమి ప్రభుత్వం లోనే అభివృద్ధి సంక్షేమం
ఏలేశ్వరం మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభ.

ఏలేశ్వరం;అక్టోబర్ 30(మీ వార్త ప్రతినిధి):
తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభను పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్,ప్రత్తిపాడు నియోజవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ, బిజెపి జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఇప్పటికే ఏలేశ్వరం మున్సిపాలిటీకి సుమారు 96 కోట్లు అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయడం జరిగిందని,కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.సీసీ రోడ్లు,డ్రైనేజీలు,త్రాగునీరు,పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని,ఎన్ని సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న ఏలేశ్వరం నుంచి జడ్డింగ్ అన్నవరం రోడ్డు నెల రోజుల్లో పని పూర్తవుతుందన్నారు.అలాగే అప్పనపాలెం బ్రిడ్జి కూడా త్వరలోనే నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ బ్రిడ్జి నిమిత్తం చాలాసార్లు తిరిగి పునర్నిర్మానానికి త్వరలోనే శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.తూర్పు కాపు కమ్యూనిటీ హాల్,ఎస్సీ కమ్యూనిటీ హాల్, ఆర్యవైశ్యుల కమ్యూనిటీ హాల్ కు ఎంపీ గ్రాంట్ల నుండి స్థల పరిశీలన జరిగిన వెంటనే శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.కూటమి చైర్పర్సన్ అభ్యర్థి యార్లగడ్డ అక్షితను,28 వార్డుల అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరి ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి,యార్లగడ్డ అక్షిత,వరుపుల సూరిబాబు,పెంటకోట మోహన్,పైల సుభాష్ చంద్రబోస్,వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు,కుండల సాయి,అనంతరపు రాజు,గట్టెం వెంకటరమణ,అలమండ మధు,సామంతుల గోపి,గొల్లపూడి త్రిమూర్తులు,పలివెల వెంకటేష్,పాండ్రింకి రామ్మోహన్రావు,పెండ్ర శ్రీను,బుగతా శ్రీను,రుచి రమేష్,కొల్ల శ్రీనివాస్ తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ





జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పాడేరు డీఎస్పీ వి. రాజా సింహారెడ్డి శుక్రవారం జి.మాడుగుల మండలంలోని సింగర్భ, కొరాపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి కేంద్రాల వద్ద పరిస్థితులను పరిశీలించారు. అనంతరం కొరాపల్లిలో గ్రామస్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ త్రిశూల్‌తో పాటు రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎస్సై సాయిరాం పడాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నిత్యాసహాయ మాత పండుగ





టి నరసాపురం, అక్టోబర్ 30 (మీ వార్త విలేఖరి): మండల పరిధిలోని రుద్రకోటరాజుగూడెం గ్రామం లో రెవ పాధర్ హృదయరాజు సంఘ కాపరి థామస్ మాస్టర్ ఆధ్వర్యంలో మరియ తల్లి తేరు ఊరేగింపు పురవీధుల లో మరియ తల్లి జపమాల జపిస్తూ పాటల ద్వారా ఘనంగా నిర్వహించారు.గురువులు మాట్లాడుతూ మరియ తల్లి జపమాల జపిస్తే కుటుంబాలు ఎంతో ఆనందం గా ఉంటాయని ఆరోగ్య మాత ని గొప్పగా కొనియాడారు. చర్చ్ లో ప్రార్ధన మరియు ప్రేమ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంఘ పెద్ద హరిబాబు , చేతుకూరి వెంకటేశ్వరావు, గుమ్మళ్ల నాగార్జున గుండే రాజు పోడేటి అప్పారావు గంటా నాగరాజు, యర్రమాల సూరిబాబు ఇంకా పెద్దలు ఆర్ సి ఎమ్ యూత్,మరియు సంఘస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

రాజకీయ పార్టీల అభ్యర్థులకు హిందూ సమాజం విజ్ఞప్తి

మచిలీపట్నం అక్టోబర్ 30(మీ వార్త ప్రతినిధి)
హిందువుల మనోభావాలకు గౌరవం ఇవ్వండి -- న్యాయమైన డిమాండ్లపై స్పందించండి -- అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించండి.ప్రజాస్వామ్యంలో ప్రతి మతానికి, ప్రతి సమాజానికి సమాన హక్కులు, సమాన గౌరవం ఉండాలి. ఈ రాజ్యాంగ సూత్రాన్ని రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆచరణలో చూపించాల్సిన సమయం ఆసన్నమైంది. హిందువుల ధార్మిక విశ్వాసాలు, ఆచారాలు, సంప్రదాయాలు, దేవాలయాల పవిత్రత, పండుగలు, ధార్మిక సంస్థల స్వయంప్రతిపత్తి వంటి అంశాలను రాజకీయ పార్టీలు తేలికగా తీసుకోకూడదు. హిందూ సమాజం వ్యక్తం చేస్తున్న న్యాయమైన ఆందోళనలు, డిమాండ్లను కేవలం భావోద్వేగాలుగా కొట్టిపారేయడం తగదు. వాటిని గౌరవించి, వాస్తవాలను పరిశీలించి, చట్టబద్ధమైన పరిష్కారాలకు ముందుకు రావాలి.

అభ్యర్థులకు మా స్పష్టమైన విజ్ఞప్తి
1. హిందూ దేవాలయాల పవిత్రత, ఆస్తులు, సంప్రదాయాల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి.
2. హిందూ ధార్మిక ఆచారాలు, పండుగలు, ఉత్సవాల నిర్వహణలో అనవసరమైన వివక్ష, జోక్యాలకు తావివ్వకూడదు.
3. హిందూ సమాజం లేవనెత్తే న్యాయమైన సమస్యలు, డిమాండ్లపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి.
4. అన్ని మతాల ప్రార్థనా స్థలాలు, విశ్వాసాలు, సంప్రదాయాలకు సమాన గౌరవం, సమాన చట్టపరమైన రక్షణ కల్పించాలి.
5. మతపరమైన అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించకుండా, ఇచ్చిన హామీల అమలుకు బాధ్యత వహించాలి.

హిందూ సమాజానికి మా పిలుపు
హిందువులారా! మన ధార్మిక హక్కులు, దేవాలయాల పరిరక్షణ, సంస్కృతి, సంప్రదాయాల గౌరవం వంటి అంశాలు ఏ ఒక్క వ్యక్తికి లేదా సంస్థకు మాత్రమే సంబంధించినవి కావు. ఇవి సమాజానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు. మన మధ్య కుల, ప్రాంత, వ్యక్తిగత, రాజకీయ విభేదాలు ఉండవచ్చు. కానీ న్యాయమైన ధార్మిక, సామాజిక అంశాలపై పరస్పర గౌరవంతో, ఐక్యతతో, సంఘటితంగా మన అభిప్రాయాలను వ్యక్తపరచాలి. సమాజ ప్రయోజనాల విషయంలో నిర్లక్ష్యం, మౌనం, పరస్పర విభేదాలు మన సమస్యల పరిష్కారానికి అవరోధం కాకూడదు.
మన ఐక్యత అంటే ఇతర మతాల పట్ల వ్యతిరేకత కాదు. మన హక్కుల పట్ల అవగాహన, మన సంప్రదాయాల పట్ల గౌరవం, ఇతరుల విశ్వాసాల పట్ల సహనం.

రాజకీయ నాయకులకు ఒక స్పష్టమైన సందేశం
హిందువుల మనోభావాలను గౌరవించడం ఏ రాజకీయ పార్టీకి చేసిన ఉపకారం కాదు; అది ప్రజాస్వామ్య బాధ్యత. అదేవిధంగా ఇతర మతాల హక్కులను గౌరవించడం కూడా అంతే ముఖ్యమైన రాజ్యాంగ బాధ్యత. మాటల్లో సమానత్వం చెప్పి, ఆచరణలో వివక్ష చూపించే విధానాలకు స్వస్తి పలకాలి. ప్రతి సమాజానికి న్యాయం, ప్రతి మతానికి గౌరవం, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే పాలన అందించాలి.
హిందూ సమాజం కోరేది ప్రత్యేక హక్కులు కాదు -- న్యాయమైన హక్కులు, గౌరవం, సమానత్వం, ధార్మిక స్వేచ్ఛ.
హిందూ ఐక్యత -- ధర్మ పరిరక్షణ -- సర్వమత గౌరవం -- రాజ్యాంగ సమానత్వం -- సమాజ శ్రేయస్సు.

మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు 12 సెంటర్లు

మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు

తాడేపల్లిగూడెం అక్టోబర్ 30 (మీ వార్త ప్రతినిధి)
తాడేపల్లిగూడెం మున్సిపల్ ఎన్నికల నిమిత్తం ఏర్పాట్లు వేగవంతం చేశామని మున్సిపల్ స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం. యేసుబాబు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జెడ్పీ హైస్కూల్ ను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ గా, స్ట్రాంగ్ రూమ్ గా మరియు కౌంటింగ్ రూమ్ గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నామినేషన్లు వేసేందుకు మున్సిపల్ ఆఫీస్ లో - 1, శేషమహల్ థియేటర్ వెనుక సచివాలయాల వద్ద - 4, బి.ఆర్ మార్కెట్ సచివాలయాల వద్ద - 4, ఇండోర్ స్టేడియం వద్ద - 3 అన్ని సెంటర్లు మొత్తం కలిపి 12 సెంటర్లలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి. భవాని బాబు, మున్సిపల్ ఇంజనీర్ వై. వెంకట రమణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సీతారాం, మున్సిపల్ మేనేజర్ పి. ప్రసాదరావు, టౌన్ ప్లానింగ్ అధికారి వి. జగదీశ్వరరావు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు మేనేజర్ ఎం. నాగరాజు మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.





కొమ్ముగూడెం మెయిన్ రోడ్డుపై నేలకొరిగిన భారీ వేపచెట్టు

పావుగంటలో తొలగించిన అధికారిణి నాగదేవి



తాడేపల్లిగూడెం అక్టోబర్ 28 (మీ వార్త ప్రతినిధి) మండలం లోని కొమ్ముగూడెం మెయిన్ రోడ్డుపై అర్నాబ్ తుఫాన్ కారణంగా భారీ వేపచెట్టు నేలకొరిగింది. గ్రామస్తులు పంచాయతీ అభివృద్ధి అధికారిణి డి. నాగదేవి కి సమాచారం అందించగా ఆమె హుటాహుటిన అక్కడికి చేరుకుని పావుగంటలో జేసీబీ తో వేప చెట్టును తొలగించి రాకపోకలకు అంతరాయం సమస్యను పరిష్కరించారు. ఈ ఘటనపై మహిళా అధికారిణి అయినప్పటికీ జోరు వానను సైతం లెక్కచేయకుండా వెంటనే స్పందించి జనజీవనానికి మార్గం సుగమం చేయడం పట్ల గ్రామస్తులు పీడీఓ నాగదేవి కి కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మీపురంలో హోరెత్తిన ఎన్నికల ప్రచారం!

ఇంటింటికీ కదంతొక్కిన వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం నేతలు, కార్యకర్తలు

వామపక్ష పార్టీల సంపూర్ణ మద్దతుతో బరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రంబాల నాగేశ్వరరావు

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి రంబాల నాగేశ్వరరావు విజ్ఞప్తి

ఎటపాక, అక్టోబర్ 30 (మీ వార్త ప్రతినిధి): పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. సీపీఐ, సీపీఎం వామపక్ష పార్టీల సంపూర్ణ మద్దతుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన రంబాల నాగేశ్వరరావు శుక్రవారం లక్ష్మీపురం, పట్టుచీర, కన్నాపురం గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తల భారీ ర్యాలీతో లక్ష్మీపురం గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. ప్రచారంలో భాగంగా అభ్యర్థి రంబాల నాగేశ్వరరావు ప్రతి ఇంటికీ వెళ్లి వృద్ధులు, మహిళలు, యువతను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుంటూ ఓటర్లతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి రంబాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తాను ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో లక్ష్మీపురం పంచాయతీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామ ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధిలో భాగస్వామి అవుతానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాకా అర్జున్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, నవనాసి శ్రీనివాసరావు, కోడూరి నవీన్, ఆకుల దయాకర్, వరద బ్రహ్మం, ఎలిశాల నాగరాజు తదితరులతో పాటు సీపీఐ, సీపీఎం, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బోడపాడులో పిడుగుపాటుకు వ్యక్తి మృతి

పెంటపాడు, అక్టోబర్ 30 (మీ వార్త ప్రతినిధి) పెంటపాడు మండలం బోడపాడు గ్రామానికి చెందిన పాలా రాంబాబు (58) పిడుగుపాటుకు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం పొలం పనుల నిమిత్తం తాను సాగు చేస్తున్న పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా భీకర శబ్దంతో పిడుగు పడింది. ఆ శబ్దానికి గుండె ఆగి మార్గమధ్యంలోనే ఆయన మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఏలూరు జిల్లా : ఏలూరు : ది డెస్క్ :





ఆపదలో ఒక్క క్లిక్
అండగా ఖాకీ కవచం
శక్తి యాప్‌పై అవగాహన
ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్‌లో “ఓపెన్ హౌస్”
మీ భద్రత మా బాధ్యత
అన్యాయంపై సమరం.. ఆడబిడ్డలకు అభయం
అత్యవసర వేళ అండగా.. అరచేతిలో శక్తి
భయపడొద్దు.. ఫిర్యాదు చేయండి
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్‌లో “ఓపెన్ హౌస్” కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ ఎం. సుబ్బారావు ఆధ్వర్యంలో.. మహిళా ఎస్ఐ నాగమణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మహిళలు, బాలికల భద్రతకు ఉద్దేశించిన శక్తి యాప్ వినియోగం, అత్యవసర సమయాల్లో పోలీసుల సహాయం పొందే విధానంపై అవగాహన కల్పించారు. మహిళా పోలీసుల విధులు, బాధితులకు అందించే సహాయం, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను వివరించారు. వేధింపులు, భద్రతాపరమైన సమస్యలు ఎదురైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

తాడేపల్లిగూడెం జెడ్పీటీసీ కూటమి అభ్యర్థి కిరణ్ కుమార్ ను అఖండ మెజార్టీతో గెలిపించండి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం, అక్టోబర్ 30 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం కూటమి జెడ్పీటీసీ అభ్యర్థి నేకూరి కిరణ్ కుమార్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం మండలం కృష్ణాయపాలెం, ఆరుళ్ల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి అధికారంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని, రాబోయే రోజుల్లో సంక్షేమం,అభివృద్ధి మరింత జరగాలంటే కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి కూటమి ప్రభుత్వానికి ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన కోరారు. జెడ్పీటీసీ అభ్యర్థిగా నేకూరి కిరణ్ కుమార్ ప్రజల కోసం నిరంతరం తపించే వ్యక్తి అని, ఆయనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించడం ద్వారా కూటమి సంక్షేమానికి, అభివృద్ధికి ఓటు వేసినట్లే అని అన్నారు. అదేవిధంగా కృష్ణాయపాలెం ఎంపీటీసీ అభ్యర్థి బేదపూడి వెంకటేశ్వరరావును కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తుపాను ప్రభావంతో ఇబ్బంది పడ్డ రైతులను, ప్రజలను ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి తాము చేస్తున్న అభివృద్ధికి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడెం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, నాయకులు పైబోయిన రఘు నియోజకవర్గ కూటమి నాయకులు, ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.

చట్టి గ్రామంలో ఎమ్మెల్యేకు కూటమి నాయకుల ఘన స్వాగతం

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి. ఇంటింటా ప్రచారం..



చింతూరు, అక్టోబర్ 30 (మీ వార్త ప్రతినిధి): చింతూరు మండలం చట్టి పంచాయతీలో రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు తుర్రం తమ్మయ్య,జనసేన నాయకులు కొత్తపల్లి దుర్గాప్రసాద్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అనంతరం కూటమి జడ్పీటీసీ అభ్యర్థి తీగల కవిత, చట్టి ఎంపీటీసీ అభ్యర్థి తుర్రం వీర్రాజుతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరుతూ గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజలతో చర్చించారు.ఈ కార్యక్రమంలో చింతూరు టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, అసిఫ్,పొదిలి రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు తుర్రం ముత్తయ్య,తుర్రం బాబురావు,రవ్వ సునీత, తుర్రం రాంకోటి, కన్నయ్య, తుర్రం విజయ్,బీజేపీ నాయకుడు తుర్రం అశోక్ కుమార్ తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


స్థానిక ఎన్నికల ప్రచారం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



చింతూరు,అక్టోబర్ 30,మీ వార్త ప్రతినిధి : చింతూరు లో ఎన్నికల ప్రచారం లో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు,చింతూరు మెయిన్ సెంటర్ లో డోర్ టూ డోర్ ప్రచారం లో గత ప్రభుత్వం లో వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పరిపాలన లో సంక్షేమ పథకాలు,అభివృద్ధి గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వైస్సార్ పార్టీ చింతూరు – 2 ఎంపీటీసీ అభ్యర్థి చిచ్చడి మురళి,జడ్పీటీసీ అభ్యర్థి సవలం అమల,మండల పార్టీ కన్వీనర్ రామలింగారెడ్డి, యూత్ అధ్యక్షులు మడివి రాజు, చిన్ని ,కృష్ణ,నాయకులు, కార్యకర్తలు,వివిధ పంచాయితీల మాజీ సర్పంచ్ ముచ్చిక నాగార్జున,ఎంపీటీసీ అభ్యర్థులు,పాల్గొన్నారు.

చింతూరు జడ్పీటీసీ అభ్యర్థి తీగల కవిత, ఏడుగురాళ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి బత్తుల నాగమణికి మద్దతుగా ప్రచారం





అక్టోబర్ 30 చింతూరు మీ వార్త ప్రతినిధి : కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఏడుగురాళ్లపల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.చింతూరు జడ్పీటీసీ అభ్యర్థి తీగల కవిత,ఏడుగురాళ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి బత్తుల నాగమణికి మద్దతుగా నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా అభ్యర్థులకు మద్దతు తెలిపి,ఎన్నికల్లో తమకు సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు.గ్రామంలోని ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి,సీనియర్ నాయకుడు ఆసిఫ్,తుర్రం తమ్మయ్య,సవలం గంగరాజు.సవలం.లక్ష్మి పొడియం చిన్నయ్య.వినోద్,పవన్ భారీ సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు మండలం లో కూటమి జోరు



గూడూరు అక్టోబర్ 30(మీ వార్త ప్రతినిధి) గూడూరు మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్,ఈ సందర్భంగా గూడూరు జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి చోడగం నాంచారమ్మ ని, ఎంపీపీ అభ్యర్థి శ్రీ బొల్లా రాజేష్ ని, గూడూరు మండలంలోని ఎంపీటీసీ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ, సైకిల్, గ్లాస్ గుర్తులపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను ఘన విజయం సాధించేలా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, పెడన నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటి వద్ద లభించిన ఆత్మీయ స్వాగతం, యువత, మహిళలు, పెద్దల నుంచి వ్యక్తమైన ఆదరణ, మద్దతు ఎంతో ఆనందాన్ని కలిగించాయి. ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి పంట నష్టంపై నివేదిక అందజేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం అక్టోబర్ 30 (మీ వార్త ప్రతినిధి) అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రిని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం కలిసి స్వాగతం పలికారు. తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో వరి చేలన్నీ నేలమట్టం అయ్యి నీటి మునిగాయి. దీంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని ఎమ్మెల్యే బొలిశెట్టి ముఖ్యమంత్రి కి వివరించారు. తాడేపల్లిగూడెం మండలంలో 29,575 ఎకరాలకు గాను,23,515 ఎకరాలు పంట నష్టపోయిందని, పెంటపాడు మండలంలో 22,564 ఎకరాలకు గాను, 18,051 ఎకరాల వరి పంట పూర్తిగా పాడైపోయిందని ముఖ్యమంత్రికి నివేదిక అందజేసి రైతులను ఆదుకోవాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

త్రికరణ శుద్ధితో పనిచేస్తా బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థి తమటపు ఉపేంద్ర



పెంటపాడు అక్టోబర్ 30 (మీ వార్త ప్రతినిధి) ప్రజలు అవకాశం ఇస్తే త్రికరణ శుద్ధితో పనిచేస్తానని ముదునూరు ఎంపీటీసీ (బీజేపీ) అభ్యర్థి తమటపు ఉపేంద్ర తెలిపారు. పెంటపాడు మండలం ముదునూరు గ్రామంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం హోరందుకుంది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా వైసీపీ నేతలు ఇంటింటికి వచ్చి ఓట్లు అభ్యర్థించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పెడుతుందని, పల్లెలు స్వచ్ఛత గ్రామాలుగా మెరుగుపడుతున్నాయన్నారు. రేపు జరిగే స్థానిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులకు అఖండ మెజారిటీని ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఎంపీటీసీ అభ్యర్థి ఉపేంద్ర మాట్లాడుతూ ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే త్రికరణ శుద్ధితో పనిచేస్తానని, గ్రామంలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తీరుస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ అభ్యర్థిగా ముదునూరు గ్రామంలో పోటీ చేస్తున్నానని మీ అమూల్యమైన ఓటు ముద్రను కమలం గుర్తుపై వేసి తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం అక్టోబర్ 30 (మీ వార్త ప్రతినిధి) స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను మరియు బొలిశెట్టి శ్రీనివాస్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంను తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం సందర్శించి స్వయంగా వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో కూటమి నాయకులు పైబోయిన రఘు, పాలూరి వెంకటేశ్వరరావు, చాపల రమేష్, బేతిన గిరిధర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నా

ఎంపీటీసీ అభ్యర్థి బర్ల జయరాంబాబు



పెంటపాడు-3 ఎంపీటీసీ అభ్యర్థిగా తనకు ఒక అవకాశం ఇస్తే పెంటపాడులోని ప్రధాన సమస్యలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, అంతేకాక గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మాజీ వార్డ్ సభ్యుడు, పెంటపాడు ఎంపీటీసీ-3 అభ్యర్థి బర్ల జయరాంబాబు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు ఆశీస్సులతో పెంటపాడు-3 ఎంపిటిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తమ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.. పెంటపాడులో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, నిత్యావసర వస్తువులపై అధిక ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందన్నారు. తనకు అవకాశం కల్పిస్తే గ్రామంలోని సమస్యలపై నిత్యం పోరాడుతూ ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

పెద్ద సీతనపల్లి సెగ్మెంట్‌లో కూటమి అభ్యర్థుల ప్రచారం జోరు

తిమ్మరిగూడెంలో కొబ్బరికాయ కొట్టి ఇంటింటి ప్రచారం.. బైక్ ర్యాలీ నిర్వహణ



చింతూరు: మండలంలోని పెద్ద సీతనపల్లి ఎంపీటీసీ కూటమి అభ్యర్థి శీలం తమ్మయ్య, చింతూరు మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి తీగల కవిత విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం జోరుగా సాగుతోంది. పెద్ద సీతనపల్లి సెగ్మెంట్ పరిధిలోని తిమ్మరిగూడెం గ్రామంలో కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల జనసేన ఉపాధ్యక్షుడు తీగల రవి, కార్యదర్శి బేడి సతీష్, పయ్యల ప్రవీణ్, కొత్తపల్లి దుర్గాప్రసాద్, బైర వినోద్, ఉదయ్ తదితర జనసైనికులతో పాటు టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి



సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు



తాడేపల్లిగూడెం మండలం చిన్నతాడేపల్లి గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి కాసాని లలిత భ్రమరాంబ తరఫున ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు పాల్గొన్నారు. చిన్నతాడేపల్లి గ్రామంలో నవంబర్ 5వ తేదీన జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వడ్డీ రఘురామ్ నాయుడు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటిస్తూ వైఎస్సార్సీపీ మద్దతుదారులైన జెడ్పీటీసీ అభ్యర్థి సబ్బితి చిన్నమ్మకు, ఎంపీటీసీ అభ్యర్థి కాసాని లలిత భ్రమరాంబకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పెంటపాడు లో జడ్పీటీసీ అభ్యర్థి నల్లమిల్లి విజయానంద రెడ్డి (అంజిరెడ్డి), చింతపల్లి ఎంపీటీసీ అభ్యర్థి చిలకా నాగరాజు లు శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంజిరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించారని,కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తమకు ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.





పెడన సెయింట్ విన్సెంట్ పల్లోట్టి పాఠశాల, మచిలీపట్నం నోబుల్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

కృష్ణా జిల్లా, మచిలీపట్నం, అక్టోబర్ 30:(మీ వార్త ప్రతినిధి)

రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు--2026 నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఎన్నికల సామగ్రి పంపిణీ (డిస్ట్రిబ్యూషన్) కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్రీ డీకే బాలాజీ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పెడనలోని సెయింట్ విన్సెంట్ పల్లోట్టి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, మచిలీపట్నంలోని నోబుల్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి ఎన్నికల విధుల కేటాయింపు, పోలింగ్ సామగ్రి పంపిణీ, సంబంధిత రికార్డుల నిర్వహణ, సిబ్బంది రాకపోకలకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియ ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా, క్రమబద్ధంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, విధుల కేటాయింపు నుంచి పోలింగ్ సామగ్రి అందజేత వరకు ప్రతి అంశాన్ని అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు అందించి, నిర్దీత సమయంలో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా సమన్వయం చేసుకోవాలన్నారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, సమన్వయంతో పనిచేసి ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు , మున్సిపల్ కమిషనర్లు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారిచే జారీ చేయబడినది.

అమిత్ షా టూర్ వెనుక భారీ వ్యూహం

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయ రంగంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ అంశం కాంగ్రెస్, బీజేపీల మధ్య రగులుతోంది. ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదాన్‌లో నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ నినాదంతో నిర్వహించనున్న భారీ ర్యాలీకి సవాల్ విసురుతూ.. మరుసటి రోజే నవంబర్ 2న భాగ్యనగరంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా పాల్గొనేలా లోక్‌తంత్ర బచావో – అరాజకతా హటావో పాదయాత్రను బీజేపీ ఖరారు చేసింది. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియను రాజకీయం చేస్తూ, కాంగ్రెస్ ఆడుతున్న నాటకాలను తిప్పికొట్టడమే లక్ష్యంగా చాణక్యుడు స్వయంగా రంగంలోకి దిగుతుండటంతో జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలు ఈసీ ప్రక్రియపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారనేది బీజేపీ ప్రధాన ఆరోపణ. మరణించినవారు , శాశ్వతంగా చిరునామాలు మారినవారు ,అడ్రస్‌లో లేనివారు, రెండు చోట్ల నమోదు చేసుకున్న డూప్లికేట్ ఓట్లను సాంకేతిక ఆధారాలతో ఈసీ తొలగిస్తుంటే, దానిని ఓట్ల చోరీ అని కాంగ్రెస్ ప్రచారం చేస్తోందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. చట్టబద్ధమైన సవరణ ప్రక్రియను అరాచకత్వంగా మార్చాలని చూస్తున్న కాంగ్రెస్ వైఖరిని ప్రజల వద్దకే వెళ్లి ఎండగట్టడమే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం.ఈ పరిణామం వెనుక బీజేపీ జాతీయ నాయకత్వం సుదీర్ఘ రాజకీయ వ్యూహం దాగి ఉందనేది స్పష్టమవుతోంది. ముఖ్యంగా తెలంగాణను రాబోయే రోజుల్లో కైవసం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో ఉన్న అమిత్ షా, ఈ ఓటర్ల జాబితా రచ్చ ను కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పొలిటికల్ అస్త్రంగా మలుచుకోవాలని చూస్తున్నారు. రాహుల్ గాంధీ డిఫెన్స్ లోకి నెట్టిన ప్రతిసారీ ప్రత్యక్షంగా తానే వేదికపైకి వచ్చి కౌంటర్ ఇవ్వడం అమిత్ షా శైలి. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పరిసరాల్లో వేలాదిమంది శ్రేణులతో సాగనున్న ఈ పాదయాత్ర ద్వారా సౌత్ ఇండియాలో కాంగ్రెస్ నరేటివ్‌ను పూర్తిగా పటాపంచలు చేయాలని భావిస్తున్నారు.రాష్ట్రంలో నెలకొన్న కరువు, తాగునీటి ఎద్దడి వంటి ప్రజా సమస్యలను పక్కనబెట్టి సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు 'ఢిల్లీ ర్యాలీ' కోసం గాల్లో




విహరిస్తున్నారని బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిజమైన ఓటర్ల పేర్లు ఎక్కడైనా తొలగించి ఉంటే ఆధారాలతో చూపించాలని, సీఎం స్వగ్రామం కొండారెడ్డిపల్లికి రావడానికైనా తాము సిద్ధమని సవాల్ విసిరారు. ఓటర్లకు ఉన్న ఫారమ్-6 హక్కును వివరించకుండా, ఓట్ల పేరుతో కాంగ్రెస్ కేవలం రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తోందని ధ్వజమెత్తారు. మరోవైపు, బిఆర్ఎస్ స్థానంలో కాంగ్రెస్‌కు ఏకైక ప్రత్యామ్నాయంగా తమను తాము నిలబెట్టుకోవడానికి బీజేపీకి ఇది ఒక సువర్ణావకాశంగా మారింది. తెలంగాణలో అధికారం చేజిక్కించుకోవాలంటే కేవలం అసెంబ్లీ స్థానాలే కాకుండా, హైదరాబాద్, రంగారెడ్డి లాంటి అర్బన్ సెంటిమెంట్‌ను తమవైపు తిప్పుకోవడం అత్యంత కీలకం. అందుకే అమిత్ షా నేరుగా వీధుల్లోకి వచ్చి పాదయాత్ర చేయడం ద్వారా కమలం క్యాడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్ష పాత్రను రీ-ఛార్జ్ చేయబోతున్నారు. ఢిల్లీలో రామ్‌లీలా మైదాన్ ర్యాలీతో కాంగ్రెస్ వేసిన ఎత్తుకు, మరుసటి రోజే హైదరాబాద్ పాదయాత్రతో అమిత్ షా వేస్తున్న పైఎత్తు దేశ రాజకీయాల్లో ప్రధాన ఆకర్షణగా మారింది. ఎన్నికల సమయానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ, ఈ ఓటర్ల జాబితా సమరం ద్వారా కాంగ్రెస్-బీజేపీలు తెలంగాణ నేతలను జాతీయ స్థాయి రాజకీయ కురుక్షేత్రంగా మార్చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నవంబర్ 2న తెలంగాణలో పర్యటనతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకత్వం, భారీ ఎత్తున జన సమీకరణ చేసేందుకు సమాయత్తమవుతోంది. అమిత్ షా పర్యటన, పాదయాత్ర ఏర్పాట్లపై బీజేపీ ముషీరాబాద్ సీనియర్ నాయకులు రామచందర్ రావు, బీజేపీ సహ ఇంచార్జి అభయ్ పాటిల్, పార్టీ ప్రధాన కార్యదర్శులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కార్యక్రమాన్ని ప్రజాక్షేత్రంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు.ఈ పర్యటనలో 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.. అరాచకత్వంను అంతంచేద్దాం' అనే ప్రధాన నినాదంతో బీజేపీ భారీ పాదయాత్రను చేపట్టనుంది. కేవలం ఏదో ఒక గ్రౌండ్ లో లేదా వేదికలకే పరిమితం కాకుండా, నేరుగా ప్రజల మధ్య నుంచే పాదయాత్ర సాగాలని కేంద్ర బీజేపీ అగ్ర నాయకత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర నాయకత్వం ఆదేశాలతో బీజేపీ నేతలు నాంపల్లిలోని చారిత్రాత్మక ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, మొజంజాహీ మార్కెట్ పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. పాదయాత్ర రూట్ మ్యాప్, రద్దీ నియంత్రణ, వేదిక ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు.తెలంగాణలో రాబోయే ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అమిత్ షా పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అధికార పార్టీ వైఫల్యాలను, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. కేంద్ర మంత్రి అమిత్ షా స్వయంగా ర్యాలీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీజేపీ శ్రేణులు, కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలో తమ బలాన్ని మరోసారి నిరూపించుకోవాలని బీజేపీ నాయకులు యోచిస్తున్నారు.

సంపాదకీయం

రాజకీయ మనుగడగా నిత్యావసరాలు

రాజకీయాల్లో ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రగిలేందుకు పెద్ద పెద్ద సమస్యలో లేదా సిద్ధాంతపరమైన విభేదాలో అవసరం లేదు. సగటు సామాన్యుడి రోజువారీ కిచెన్ బడ్జెట్ తలకిందులైతే చాలు! కడుపు నిండా తినే కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటినప్పుడు, ప్రజల్లో వ్యక్తమయ్యే ఆగ్రహం నేరుగా పాలకపక్షాల గ్రాఫ్‌ను వేగంగా పడదోస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిన ఎల్ నినో తీవ్రత వల్ల ఏర్పడిన అకాల వర్షాలు, పండగల రద్దీ, వాతావరణ మార్పుల ధాటికి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనూ నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ధరల మంట ప్రజావ్యతిరేకతగా మారకముందే అదుపుచేసేందుకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు రూ.కోట్ల ఆర్థిక భారాన్ని మోసేందుకు సిద్ధపడుతుండటం ఆసక్తికరమైన రాజకీయ సమీకరణగా మారింది.ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, పెరుగుతున్న ధరల నుంచి సామాన్యుడిని కాపాడేందుకు ప్రత్యేక కౌంటర్లు, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించింది. నెలకు సుమారు రూ. 100 కోట్ల వరకు అదనపు భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, బహిరంగ మార్కెట్ ధరల కంటే చాలా తక్కువకే నిత్యావసరాలను అందుబాటులోకి తెస్తోంది. రూ.100కే కిలో కందిపప్పు, రూ.125కే లీటర్ పామాయిల్, రూ.25కే గోధుమపిండి అందించడంతో పాటు, ధరణి బ్రాండ్ బియ్యాన్ని ప్రత్యేక వాహనాల ద్వారా అందుబాటులోకి తెస్తూ మార్కెట్ ధరలపై ఒత్తిడి పెంచి అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది.మరోవైపు తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల అసంతృప్తిని చల్లబరిచేందుకు ఏకంగా రేషన్ కార్డుదారులకు ప్రత్యేక నిత్యావసరాల కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేస్తోంది. కేవలం బియ్యం మాత్రమే కాకుండా, పప్పు దినుసులు, వంటనూనెలు, గోధుమపిండి, చక్కెర వంటి 6 రకాల నిత్యావసరాలతో కూడిన సబ్సిడీ కిట్లను అందించడం ద్వారా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పౌరసరఫరాల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. బహిరంగ మార్కెట్లో ధరలను విచ్చలవిడిగా పెంచే వ్యాపారుల నిర్బంధ తనిఖీలతో పాటు, ప్రభుత్వం నేరుగా ఈ సబ్సిడీ కిట్లను ఇవ్వడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల్లో సానుకూలత తెచ్చుకోవాలని భావిస్తోంది.ఆర్థికంగా తీవ్ర లోటు, రుణభారంతో సతమతమవుతున్నప్పటికీ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకై ఇంత భారీగా నిధులు వెచ్చించడానికి ప్రధాన కారణం ఓటు బ్యాంకు ముప్పు! ఉచిత పథకాలు ఎంత అందజేసినా, మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరిగితే సామాన్యుడి పాకెట్ మనీ ఖాళీ అయిపోతుంది. దీనివల్ల ప్రభుత్వాల సంక్షేమ పథకాల ఇంపాక్ట్ సున్నాగా మారి, హామీలు ఇచ్చారు కానీ పొట్ట నింపడం లేదు అనే నిరసన స్వరం గ్రామాల్లో బలంగా వినిపించే ప్రమాదం ఉందనేది పొలిటికల్ సర్వేల హెచ్చరిక. ఈ నిత్యావసరాల ధరల నియంత్రణ అంశం రెండు ప్రభుత్వాలకు సంజీవనిలా మారనుంది. బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతరం నిఘా ఉంచడం, లభ్యత కొరత రాకుండా ముందస్తుగా దిగుమతులు చేసుకోవడం ద్వారా ప్రజాసంతోషాన్ని కాపాడుకోవడమే ఏపీ, తెలంగాణ సీఎంల ప్రధాన అజెండా.జాతీయ, అంతర్జాతీయ వాతావరణ మార్పుల వల్ల ఏర్పడిన నిత్యావసరాల కొరతను కేవలం పరిపాలనా సమస్యగా చూడకుండా, 'రాజకీయ మనుగడ' సమస్యగా భావించి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు భారాన్ని తమ భుజాన వేసుకోవడం రాజకీయంగా అత్యంత వ్యూహాత్మకమైన అడుగుగా భావించవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25 కే పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్ నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహిణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.



రెండు భాగాలుగా విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన'..

తొలిసారి విజయ్‌తో కీర్తి సురేష్ జోడీ

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'రణబాలి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన.. ప్రస్తుతం 'రౌడీ జనార్ధన' అనే మాస్ రూరల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. 'రాజా వారు రాణి గారు' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రవికిరణ్ కోలా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అభిమానుల్లో మంచి అంచనాలు ఏర్పడగా.. తాజాగా సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'రౌడీ జనార్ధన' సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం మొదలైంది. కథా పరిధి, సినిమాలోని అంశాల నేపథ్యంలో రెండు భాగాలుగా తీసుకొస్తే బాగుంటుందనే అభిప్రాయంతో చిత్ర బృందం ఉన్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే ఈ వార్తలపై నిర్మాతలు లేదా దర్శకుడు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతుందా? లేక ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇటీవల టాలీవుడ్‌లో రెండు భాగాలుగా సినిమాలను విడుదల చేసే విధానం పెరిగింది. కథకు విస్తృతమైన పరిధి ఉన్నప్పుడు, పాత్రలు మరియు కథాంశాలను మరింత వివరంగా చూపించడానికి దర్శకులు ఈ పద్ధతిని ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ సినిమా కూడా రెండు భాగాలుగా వస్తుందనే ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ జోడీపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కీర్తి సురేష్‌కు కథలో ఎలాంటి పాత్ర ఇచ్చారు? విజయ్‌తో ఆమె కెమిస్ట్రీ ఎలా ఉండబోతోంది? అనే విషయాలు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. 'రౌడీ జనార్ధన'ను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. క్రిస్టో జేవియర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే మాస్ యాక్షన్ కథగా ఈ సినిమా రూపొందుతోంది. విజయ్ దేవరకొండ మాస్ ఇమేజ్‌కు తగిన కథ, రవికిరణ్ కోలా దర్శకత్వం, కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించడం ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి.



గోల్డెన్ గ్లామర్‌లో జాన్వీ కపూర్..

కుర్రాళ్లను కట్టిపడేస్తున్న ఫొటోలు



'ఛావా' దర్శకుడి కొత్త సినిమా..

శ్రద్ధా కపూర్ 'ఈతా' ట్రైలర్ విడుదల!

బాలీవుడ్‌లో సంచలన విజయం సాధించిన 'ఛావా' చిత్రానికి దర్శకత్వం వహించిన టాలెంటెడ్ డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ఈతా' ప్రముఖ నటి శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. మహారాష్ట్ర సాంస్కృతిక జానపద కళాకారిణి, లావణీ లెజెండ్ విఠాబాయి నారాయణ్‌గావ్‌కర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ బయోపిక్ రూపొందుతోంది. ఈ చిత్రంలో శ్రద్ధా కపూర్ విఠాబాయి పాత్రలో పరకాయ ప్రవేశం చేసి కనిపించనున్నారు. ఆమె కెరీర్‌లో ఇదొక మైలురాయిగా నిలిచే పాత్ర అని ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. మహారాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే లావణీ నృత్య రూపం మరియు ఒక సాధారణ మహిళా కళాకారిణి అసాధారణ విజయాలు సాధించే ప్రయాణాన్ని ట్రైలర్‌లో అత్యద్భుతంగా హైలైట్ చేశారు. ప్రముఖ నిర్మాత దినేష్ విజాన్ మాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో టాలెంటెడ్ యాక్టర్ రణ్‌దీప్ హూడా కూడా ఒక కీలకమైన పాత్రలో నటిస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచేశారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.